



www.aksharamtelugudaily.com

సుఫల అక్షరం

సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక


కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతు

## ప్రణాళికలేవి




గురువారం 22 మే 2025 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా

పేజీలు : 12 సంపుటి : 08 సంచిక : 62 వెల : రూ.3/- కొత్తగూడెం తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI


# భారీ ఎన్‌కౌంటర్..28 మంది మృతి



ఛత్తీస్‌గఢ్, మే 21 (అక్షరం న్యూస్)

మావోయిస్టులకు మరోసారి గట్టి షాక్ తగిలింది. ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా దళాలు, మావోలకు మధ్య భీకర ఎదురుకాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 28 మంది మావోయిస్టులు మృతిచెందగా.. చాలామందికి గాయాలైనట్లు తెలుస్తోంది. ఈ ఆపరేషన్‌లో బీజాపూర్, నారాయణపూర్, దంతేవాడ %ఔ=+% బలగాలు భారీగా పాల్గొన్నాయి. కాగా, ఇవాళ (బుధవారం) ఉదయం నుంచి భద్రతా బలగాలు, నక్సల్స్‌కి మధ్య భారీగా ఎదురు కాల్పులు జరుగుతున్నాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

కాగా, మృతుల్లో మావోయిస్టు అగ్రనేతలు ఉన్నారని పోలీసులు చెబుతున్నారు. ఎన్‌కౌంటర్‌లో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు మృతి చెందినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీ కార్యదర్శిగా కేశవరావు ఉన్నారు. కాగా, శ్రీకాకుళం జిల్లాకు చెందిన కేశవరావుపై కోటిన్నర రివార్డు ఉంది. ఈ ఎదురుకాల్పుల్లో కేశవరావుతోపాటు మరికొందరు కీలక నేతలు హతమైనట్లు పోలీసులు చెబుతున్నారు.

%జవీ% చంద్రబాబు నాయుడిపై అలిపిరిలో బాంబుదాడి ప్రధాన సూత్రధారి అయిన నంబాల కేశవరావు ఈ ఎన్‌కౌంటర్లో చనిపోయారు. 2010లో 76 మంది %జవాన్% జవాన్ల మృతిలోనూ ఇతనిదే కీలకపాత్ర. మావోయిస్టు అగ్రనేత గణపతి రాజీనామాతో 2018 నుంచి పార్టీకి సుప్రీం కమాండర్‌గా కేశవరావు బాధ్యతలు వహిస్తున్నారు. ఇతను గెరిల్లా వ్యూహాలు రచించడం, ఐఈడీలు పేల్చడంలో దిట్ట. ఎంటెక్ చేస్తున్న సమయంలో నక్సలిజానికి ఆకర్షితుడైనట్లు తెలుస్తోంది. కాగా, ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టు ... చర్యలు తీసుకున్న విషయం తెలిసిందే.

మిగతా 2లో..

## భక్తజన సంద్రం.. త్రివేణీ సంగమం

### ఏడో రోజు లక్ష మందికిపైగా పుష్కర స్నానాలు



## పాక్‌కి బుద్ధి చెప్పడంలో ప్రధాని వెనకడుగు..



హైదరాబాద్, మే 21 (అక్షరం న్యూస్)

లోక్‌సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఎంపీ రాహుల్ గాంధీని విమర్శించడం ద్వారా బీజేపీ నాయకులు తమ చేతగానితనాన్ని కప్పిపుచ్చుకునే ప్రయత్నం చేస్తున్నారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రిగా కేంద్ర ప్రభుత్వానికి అండగా నిలబడాల్సిన సమయంలో కిషన్ రెడ్డి దుప్పటి కప్పుకుని పడుకున్నారని ఆయన ఎద్దేవా చేశారు. తాము బయటకు వచ్చి కేంద్రానికి అండగా ఉన్నామని ప్రకటించి.. మద్దతు తెలిపామని ఆయన గుర్తు చేశారు. ఆనాడు

## టీ.కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలికి షోకాజ్ నోటీస్



హైదరాబాద్, మే 21 (అక్షరం న్యూస్)

తెలంగాణ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు సునీతా రావుకు ( పార్టీ అధిష్ఠానం షోకాజ్ నోటీసులిచ్చింది. టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్‌పై చేసిన వ్యాఖ్యలు, గాంధీ భవన్‌లో నిరసన చేయడాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం తప్పుబట్టింది. క్రమశిక్షణను ఉల్లంఘించినందుకు సునీతా రావుకు జాతీయ

మిగతా 2లో..

## తెలంగాణలో భారీ వర్షాలు.

### అధికారులకు సీఎం రేవంత్‌రెడ్డి కీలక ఆదేశాల





హైదరాబాద్, మే 21 (అక్షరం న్యూస్)

తెలంగాణలో భారీ వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో సంబంధిత అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు సహాయక చర్యలు ముమ్మరం చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ వర్షం దంచికొడుతుండటంతో తెలంగాణ ప్రభుత్వం అలర్ట్ అయింది. ఈ మేరకు ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి సంబంధిత అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి. ఇవాళ(బుధవారం) హైదరాబాద్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో ముఖ్యమంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు.ముందు జాగ్రత్తలు తీసుకోవాలి..

## వక్ఫ్ బిల్లుపై కేంద్రం సంచలన వ్యాఖ్యలు!





హైదరాబాద్, మే 21 (అక్షరం న్యూస్)

వక్ఫ్ సవరణ చట్టం-2025పై విచారణ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వక్ఫ్ అనేది ఇస్లామిక్ భావనే గానీ ఇది ఇస్లాంలో కీలక భాగం కాదని తెలిపింది. ఈ చట్టాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్ల మీద మంగళవారంతో పాటు ఇవాళ కూడా విచారణ జరిగింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ అగస్టీన్ జార్జ్ మసీహ్ ధర్మాసనం విచారణ

## ఇంత పెద్ద మావోయిస్టు నేతను హతమార్చడం ఇదే తొలిసారి

. ఛత్తీస్‌గఢ్ ఎన్‌కౌంటర్‌పై అమిత్ షా పోస్ట్!



## రాజీవ్‌గాంధీకి సీఎం ఘన నివాళి

హైదరాబాద్, మే 21 (అక్షరం న్యూస్)

భారతరత్న, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా సెక్రటేరియట్ ఎదురుగా ఆయన విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ.. రాజీవ్ గాంధీని స్మరించుకోవడమంటే..



# పెహల్గాం ఘటన దేశ ప్రజల్లో మార్పు తెచ్చింది..

పాల్గొనేందుకు సిద్ధమయ్యారన్నారు. పాకిస్తాన్ భూభాగంలోకి వెళ్లి అక్కడి ప్రజల ప్రాణాలకు ఇబ్బంది లేకుండా ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన ఘనత భారత సైన్యానిదేనన్నారు. 'ఉగ్రవాద వ్యతిరేక దినం' సందర్భంగా కరీంనగర్ జిల్లా క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కరీంనగర్ ర్యాలీ నిర్వహించారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి బండి సంజయ్ ఏమన్నారంటే..

'ప్రపంచంలో టెర్రరిజాన్ని అణిచివేసే శక్తి సామర్థ్యాలు భారత్ కు ఉన్నాయనే విషయాన్ని ప్రపంచమంతా గుర్తించింది. పెహల్గాం ఘటన అనంతరం భారత సైన్యం టెర్రరిస్టుల స్థావరాలను గుర్తించి ధ్వంసం చేయడంతోపాటు ఉగ్రవాదులను మట్టుబెట్టిన మన సైన్యం ధైర్య సాహసాలను చూశాం. పాకిస్తాన్ టెర్రరిస్టులకు అడ్డాగా మారింది. టెర్రరిస్టులను ప్రోత్సహిస్తూ ఆ దేశం ఆర్థిక సాయం చేస్తోంది. నరేంద్రమోదీ ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి ఆ దేశంలోని ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేయడం జరిగింది. ముంబయి పేలుళ్లు, లుంబినీ పార్క్, గోకుల్ ఛాట్ పేలుళ్లు, మక్కా మసీదు పేలుళ్ల తరువాత దేశ ప్రజల్లో మార్పులు వచ్చాయి. అవసరమైతే దేశం పక్షాన టెర్రరిజంపై యుద్ధం చేసేందుకు సిద్దంగా ఉండటం సంతోషకరం'.

'పాకిస్తాన్ భారత సరిహద్దు ప్రాంతాల్లో సామాన్య ప్రజలను, వారి ఆవాసాలను టార్గెట్ చేసి ధ్వంసం చేయాలనుకుంది. టెక్నాలజీని ఉపయోగించుకుని వాటిని తిప్పికొట్టిన ఘనత మన సైన్యానిదే. మోదీ నాయకత్వంలో అమిత్ షా సారథ్యంలో టెర్రరిజం ఏ రూపంలో అంతం చేసేందుకు చర్యలు తీసుకుంటోంది. సామాన్య ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, రాష్ట్ర ప్రభుత్వాలు దేశ సైన్యానికి మద్దతుగా నిలవడం దేశ భక్తికి నిదర్శనం. చిన్నా పెద్దా ముసలి ముతక తేడా లేకుండా టెర్రరిజం అంతం కోసం ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా మట్టుపెట్టాల్సిందే. ఇందులో మరో ఆలోచనే లేదు. యాంటీ టెర్రరిజం డే సందర్భంగా జిల్లా క్రికెట్ సంఘం వాళ్లు ముందుకొచ్చి ర్యాలీ నిర్వహించడం సంతోషంగా ఉంది' అని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు.

# ఇంత పెద్ద మావోయిస్టు నేతను హతమార్చడం ఇదే తొలిసారి

**ఛత్తీస్‌గడ్, మే 21**

ఛత్తీస్‌గఢ్ నారాయణ్‌పూర్ మావోయిస్టు ఎన్ కౌంటర్ పై కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పందించారు. నక్సలిజాన్ని నిర్మూలించే పోరాటంలో ఒక మైలురాయి విజయం. ఈరోజు, ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణ్‌పూర్‌లో జరిగిన ఆపరేషన్‌లో, మన భద్రతా దళాలు 27 మంది భయంకరమైన మావోయిస్టులను మట్టుబెట్టాయి, వారిలో సీపీఐ-మావోయిస్ట్ ప్రధాన కార్యదర్శి, అగ్ర నాయకుడు, నక్సల్ ఉద్యమానికి వెన్నెముక అయిన నంబాల కేశవ్ రావు అలియాస్ బసవరాజు ఉన్నారు. నక్సలిజంపై భారత్ చేసిన మూడు దశాబ్దాల పోరాటంలో ప్రధాన కార్యదర్శి హోదా కలిగిన నాయకుడిని మన దళాలు మట్టుబెట్టడం ఇదే మొదటిసారి. ఈ ప్రధాన పురోగతికి మన ధైర్యవంతులైన భద్రతా దళాలు, ఏజెన్సీలను నేను అభినందిస్తున్నాను.

ఆపరేషన్ బ్లాక్ ఫారెస్ట్ పూర్తయిన తర్వాత, 54 మంది నక్సలైట్లను అరెస్టు అయ్యారు. 84 మంది నక్సలైట్లు లొంగిపోయారని పంచుకోవడానికి కూడా సంతోషంగా ఉందన్నారు. మార్చి 31, 2026 లోపు నక్సలిజాన్ని నిర్మూలించాలని మోదీ ప్రభుత్వం సంకల్పించిందని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

త%ూ శ్రీఖఅఎఖతీని ఖఎష్ట్రఅవజవఎవత్ అఅ ్ష్ట్రవ ఎఁశ్రీవ ్శీ వశ్రీఅఎఅఅఁవ చీఖఇఖశ్రీఅం.ఎ. ఎశీఖఎ, అఅ ఖఅ శీజూవతీఁఅశీఅ అఅ చీఖతీఖఎఖఅజూబతీ, జష్ట్రష్ట్రఁఅంష్ట్రుతీష్ట్ర, శీబతీ ంవఎబతీఁఎ టశీతీఎవం ష్ట్రుజవ అవఁతీఖశ్రీఅఓవస 27 ఎతీఖఎవస మీఖశీఅర్ం, అఅఎశ్రీబఎఅఅష్ట్ర చీఖఎఖశ్రీఖ ఖవంష్ట్రుజ =ఖశీ, ఖశ్రీఖం దీఖయిఖఖతీఖయబ, ్ష్ట్రవ ష్ట్రవఅవతీఖశ్రీ ంవఎతీమీఖతీఎ శీట జూ×-మీఖశీఅర్, ్శీజూఎశీర్ శ్రీమఖఎవతీ, ఖఅన్ ష్ట్రవౌ

కాగా ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో జరిగిన భారీ ఎన్‌కౌంటర్‌లో 28 మావోయిస్టులు మృతి చెందారు. అయితే చనిపోయిన వారిలో మావోయిస్టు అగ్రనేత నంబాల కేశవరావు అలియాస్ బసవరాజు(67) కూడా ఉన్నట్టు అధికారులు వెల్లడించారు. మాథ్ ప్రాంతంలో బసవరాజు ఉన్నారన్న సమాచారంతోనే భద్రతా బలగాలు చుట్టిముట్టగా దాన్ని గమనించిన మావోయిస్టులు కాల్పులు జరిపారు. దీంతో భద్రాతా బలగాలు కూడా ఎదురుకాల్పులు జరిపాయి. ఈ ఎదురు కాల్పుల్లో సుమారు 28 మంది మావోయిస్టులు హతం అయ్యారు.

# తెలంగాణలో భారీ వర్షాలు.

ఈ సందర్భంగా వర్షానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి సీఎం తెలుసుకున్నారు. మరో మూడు రోజుల పాటు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు, మార్కెట్లలో ఉన్న ధాన్యం తడవకుండా తగిన రక్షణ చర్యలు చేపట్టాలని, కాంటాలు వేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు ముఖ్యమంత్రి. లోతట్టు ప్రాంతాల ప్రజలు ఇబ్బంది పడకుండా తగిన చర్యలు చేపట్టాలని నిర్దేశించారు. హైదరాబాద్ సిటీలో వర్షం కురుస్తున్న ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ట్రాఫిక్ ఇబ్బందులు, విద్యుత్ సమస్యలు లేకుండా చూడాలని ఆదేశించారు సీఎం రేవంత్‌రెడ్డి. జీహెచ్ఎంసీ, పోలీస్?, హైడ్రా, ట్రాఫిక్, విద్యుత్ విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు.

అన్ని శాఖలు అలర్ట్‌గా ఉండాలి..

అన్ని విభాగాలకు సీఎం రేవంత్‌రెడ్డి రెయిన్ అలర్ట్ జారీ చేశారు. రుతుపవనాలు ముందుగా రాబోతున్నాయని, అన్ని శాఖలు అలర్ట్‌గా ఉండాలని సూచించారు. సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు. 2024లో కురిసిన భారీ వర్షాలకు ఎన్డీఆర్ఎఫ్ (%చీణ=ఖీ%) అందుబాటులో లేకపోవడంతో గోల్డెన్ అవర్ కోల్పోయామని చెప్పుకొచ్చారు. 2024 సెప్టెంబర్ లాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కావొద్దని ఆదేశించారు. %ూణ=ఖీ, ఎ+ఋూ% బెటాలియన్ 12బృందాలు అందుబాటులో ఉన్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఎన్డీఆర్ఎఫ్ మూడు బృందాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. అన్ని జిల్లా కేంద్రాల్లో %ూణ=ఖీ% బృందాలు అందుబాటులో ఉంటాయని అన్నారు. రంగారెడ్డి, జీహెచ్ఎంసీలో హైడ్రా అందుబాటులో ఉంటుందని స్పష్టం చేశారు.

సమన్వయం చేసుకోవాలి..

జిల్లాల్లో కలెక్టర్లు ముందస్తు ప్రణాళికలు, సమన్వయం చేసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. సింగరేణిలో రెస్క్యూ టీమ్స్‌కు ప్రత్యేక ట్రైనింగ్ ఇచ్చినట్లు తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో కంట్రోల్ రూమ్, %ూణ=ఖీ, ణఖీూ%తో కలెక్టర్ సమన్వయం చేసుకోవాలని సూచించారు. రెయిన్ అలర్ట్ సర్క్యులర్‌ను అన్ని జిల్లా కలెక్టర్లకు, శాఖలకు డిజాస్టర్స్ మేనేజ్‌మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ అరవింద్ కుమార్ పంపించారు. హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షాలు పడుతున్నందున అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి. మరో మూడు రోజులు వర్షాలు పడే అవకాశముందని వాతావరణ శాఖ ఇచ్చిన సూచనలకు అనుగుణంగా ముందు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని రాష్ట్ర సీఎస్‌ను సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

# పాక్‌కి బుద్ది చెప్పడంలో ప్రధాని వెనకడుగు..

కనీసం మమ్మల్ని అభినందించని వ్యక్తి ఇవాళ రాహుల్ గాంధీ గారిని విమర్శిస్తున్నారంటూ కిషన్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

తన చేతగానితనాన్ని కప్పి పుచ్చుకునేందుకే రాహుల్ గాంధీపై కిషన్ రెడ్డి విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న రాజీవ్ గాంధీ 34వ వర్ధంతి. ఈ సందర్భంగా హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి.. ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ ప్రధానిగా రాజీవ్ గాంధీ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన గుర్తు చేసుకున్నారు. సెక్రటేరియట్ వద్ద రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తే కొందరు విమర్శలు చేశారని గుర్తు చేశారు. సంకుచిత మనస్తత్వం కలిగిన కొందరు.. రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన చరిత్ర గాంధీ కుటుంబంతోపాటు కాంగ్రెస్ పార్టీదని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణ కోసం భారత జవాన్లకు అండగా నిలబడతామని.. అది తమ బాధ్యత అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. దేశ సమగ్రత విషయంలో మేం రాజకీయాలు చేయం.. దేశ భద్రతకు తాము కట్టుబడి పని చేస్తామన్నారు.

ప్రధానిగా దేశానికే వన్నె తెచ్చిన మహా నాయకుడు రాజీవ్ గాంధీ అని ఆయన అభివర్ణించారు. సరళీకృత ఆర్థిక విధానాలతో బలమైన ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని రాజీవ్ గాంధీ నిలబెట్టారన్నారు. యువతకు 18 ఏళ్లకే ఓటు హక్కు కల్పించడం ద్వారా ప్రభుత్వాల ఏర్పాటులో యువతకు భాగస్వామ్యం కల్పించారని వివరించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో ఆనాటి ప్రధాని ఇందిరమ్మ స్ఫూర్తిని దేశంలో ప్రతీ ఒక్కరు ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకున్నారన్నారు. తీవ్రవాదుల ముసుగులో దేశ పౌరులపై దాడులకు తెగబడితే ఆనాడు ఇందిరమ్మ పాకిస్థాన్‌కు గట్టి గుణపాఠం చెప్పారని ఆయన సోదాహరణగా వివరించారు.

తమ దేశాన్ని తామే రక్షించుకోగలుగుతామని.. ఎవరి మధ్యవర్తిత్వం అవసరం లేదని ఇందిరమ్మ ఆనాడే స్పష్టం చేసిన విషయాన్ని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. కానీ ప్రస్తుతం పహల్గామ్ ఘటనలో పాకిస్థాన్‌కు బుద్ధి చెప్పడంలో ప్రధాని మోదీ వెనకడుగు వేశారన్నారు. అమెరికా దేశాధ్యక్షుడు ట్రంప్ చెబితే కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణ చేసిన పరిస్థితి ఇప్పటి కేంద్ర ప్రభుత్వానిదని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు.

## టీ.కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలికి

# షోకాజ్ నోటీస్

మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసు జారీ చేశారు. సునీతా రావుకు ఏమైనా ఇబ్బంది ఉంటే పార్టీలో చర్చించాలి కానీ బహిరంగంగా మాట్లాడడం తప్పని.. దీనిపై 7 రోజుల్లో వివరణ ఇవ్వాలని జాతీయ మహిళా కాంగ్రెస్ లేఖలో పేర్కొంది. వివరణ ఇవ్వకపోతే కాంగ్రెస్ నిబంధనల మేరకు చర్యలు ఉంటాయని నోటీసులో అధిష్టానం స్పష్టం చేసింది.

కాగా.. కొద్ది రోజుల క్రితం గాంధీభవన్‌లో సునీతా రావు నిరసన తెలిపిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌పై పలు వ్యాఖ్యలు చేశారు. టీపీసీసీ చీఫ్ ఛాంబర్ ఎదుట సునీతారావు ధర్నాకు దిగారు. పది మంది మహిళా నాయకులతో కలిసి నిరసన చేపట్టారు. కాంగ్రెస్ మహిళా నేతలకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని.. పోస్టుల విషయంలో మహిళా నాయకులను పార్టీ పట్టించుకోవడం లేదని ఆమె ఆరోపించారు. ప్రభుత్వం, కార్పొరేషన్ పదవుల్లోనూ మహిళా నేతలకు సరైన ప్రాధాన్యత దక్కడం లేదని విమర్శించారు. మహేష్ గౌడ్ బంధువులకే పదవులు కట్టబెడుతున్నారంటూ ఆరోపణలు గుప్పించారు. కార్పొరేషన్లు, పార్టీ కమిటీల్లో మహిళా కాంగ్రెస్ నేతలకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తూ సునీతారావు గాంధీభవన్‌లో ఆందోళనకు దిగారు.

ఈ క్రమంలో అధికార పార్టీలో ఉంటూ పార్టీ ఆఫీసులో నిరసన చేపట్టడాన్ని అధిష్టానం తీవ్రంగా తప్పుబట్టింది. అలాగే టీపీసీసీ చీఫ్‌పై ఆరోపణలు చేయడాన్ని మహిళా కాంగ్రెస్ జాతీయ నాయకత్వం తప్పుబట్టింది. దీనిపై వివరణ ఇవ్వాల్సిందిగా సునీతారావుకు జాతీయ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నోటీసులు జారీ చేశారు.

## వక్ఫ్ బిల్లుపై కేంద్రం సంచలన వ్యాఖ్యలు!




చేపట్టింది. ఈ సందర్భంగా కేంద్రం తరఫున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సంచలన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ అనేది ఇస్లామిక్ భావనే గానీ ఇస్లాంలో కీలక భాగం కాదన్నారు. ఇది ప్రాథమిక హక్కు కాదన్నారు తుషార్ మెహతా. ఆయన ఇంకా ఏం అన్నారో ఇప్పుడు చూద్దాం..

పక్కదారి పట్టిస్తే ఊరుకోం!

దేశంలోని 140 కోట్ల మంది ప్రజలను, వాళ్ల ఆస్తుల్ని సంరక్షించాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వం మీద ఉందన్నారు తుషార్ మెహతా. ప్రజల ఆస్తులను అక్రమంగా పక్కదారి పట్టించే ప్రయత్నాలను సర్కారు చూస్తూ ఊరుకోదన్నారు. వక్ఫ్ చట్టంపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని సొలిసిటర్ జనరల్ ఆగ్రహం వ్యక్తం చేశారు. వక్ఫ్ బోర్డు ఉన్నది సేవ కోసమేనని ఆయన స్పష్టం చేశారు. వక్ఫ్ బోర్డులో ఇద్దరు ముస్లిమేతరులు ఉంటే వచ్చే నష్టం ఏంటని ఆయన ప్రశ్నించారు. ఇందులో మతపరమైన అంశాల జోక్యమేమీ లేదన్నారు. వక్ఫ్ చట్టం సవరణలో భాగంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన జాయింట్ పార్లమెంటరీ కమిటీ ఏకంగా 96 లక్షల మంది ముస్లింలను కలిసిందన్నారు తుషార్ మెహతా. చర్చోపచర్చల తర్వాత అందరి సలహాలు, సూచనలు పరిగణనలోకి తీసుకొని కేంద్రం చట్టాన్ని సవరించిందన్నారు.

# రాజీవ్‌గాంధీకి సీఎం ఘన నివాళి

తీవ్రవాదం మీద పోరాటం చేయడమేనని అన్నారు. దేశ అభ్యున్నతి కోసం దివంగత ప్రధాని రాజీవ్? గాంధీ చేసిన కృషిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు . రాజీవ్ గాంధీ దేశ ఆర్థిక, సాంకేతిక, యువజన సాధికారత రంగాల్లో చేసిన కృషిని కొనియాడారు.

గాంధీ కుటుంబం త్యాగాలను తిరస్కరించలేరు..

రాజీవ్?గాంధీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణలు భారతదేశాన్ని బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టాయని, 18 ఏళ్ల వయస్సు నుంచి యువతకు ఓటు హక్కు కల్పించి ప్రభుత్వ ఏర్పాటులో వారి భాగస్వామ్యాన్ని పెంచారని రేవంత్? అన్నారు. రాజీవ్ గాంధీ దేశ ఆధునికీకరణకు, ముఖ్యంగా సాంకేతిక రంగంలో చేసిన సేవలు ఎప్పటికీ మర్చిపోలేనివని అన్నారు. సచివాలయం దగ్గర రాజీవ్ గాంధీ విగ్రహ ఏర్పాటుపై ఇదివరకు ప్రతిపక్షాలు విమర్శలు చేశాయని, తాము అధికారంలోకి వచ్చాక ఆ విగ్రహాన్ని తీసేస్తామని అన్నారని ప్రస్తావించారు. ఈ విమర్శలను తీవ్రంగా ఖండించారు. దేశం కోసం ప్రాణత్యాగం చేశారంటూ.. గాంధీ కుటుంబ చరిత్రను గుర్తు చేశారు. "సంకుచిత మనస్తత్వంతో కొందరు రాజీవ్ గాంధీని విమర్శిస్తున్నారు. కానీ, దేశం కోసం త్యాగం చేసిన కాంగ్రెస్ పార్టీ, గాంధీ కుటుంబం గొప్పతనాన్ని ఎవరూ తిరస్కరించలేరు" అన్నారు.అంతర్జాతీయ ఉగ్రవాదం ముసుగులో వచ్చిన వాళ్ళను నియంత్రించారు ఇందిరా గాంధీ. పాకిస్తాన్ మీద యుద్ధం జరిగినప్పుడు అమెరికా మధ్యవర్తిత్వం కోసం వచ్చింది. మీకు తెల్లరంగు ఉందని%ౌ% అజమాయిషీ అవసరం లేదని చెప్పారు. పహల్గం సంఘటన తర్వాత మోడీకి మద్దతుగా నిలబడ్డాం.. రాహుల్ గాంధీ, ఖర్గే, దేశ ప్రజలు మోడీకి అండగా ఉన్నారు. కానీ దురదృష్టవశాత్తు కేంద్రం అమెరికా అధ్యక్షుడు ఒత్తిడికి లొంగిపోయింది. వచ్చిన అవకాశం చేజార్చుకున్నారు మోడీ.. ట్రంప్ కి తలొగ్గారు మోడీ.

రాహుల్ గాంధీనీ నిందించి.. చేతగాని తనం బయట పెట్టుకున్నారు.. కిషన్ రెడ్డి ఇష్టం వచ్చినట్టు మాట్లాడారు.. పహల్గం ఘటనకు అండగా మొదట బయటకు వచ్చింది మేము.. అప్పుడు కిషన్ రెడ్డి ఇంట్లో దుప్పటి కప్పుకుని పడుకున్నాడు.. మీ గొప్పలు చెప్పుకోండి.. మీ చేతగాని తనం కప్పిపుచ్చుకోవడం కోసం రాహుల్ గాంధీ పై నిందలు వేయడం మానుకో.. గాంధీ కుటుంబం దేశం కోసం రక్తం ఇచ్చారు.. రాజీవ్ గాంధీ విగ్రహంపై సంకుచిత స్వభావంతో మాట్లాడారు.. వాళ్ళ గురించి ఏం మాట్లాడం.. దేశం ఇప్పుడు.. ఇందిరా గాంధీ%ౌ% రాజీవ్ గాంధీలను గుర్తు చేసుకున్నారు.. దేశ సమగ్రత విషయంలో కట్టుబడి ఉంటామని సీఎం రేవంత్ స్పష్టం చేశారు.

# భక్తజన సంద్రం.. త్రివేణీ సంగమం

భూపాలపల్లి, మే 21: త్రిలింగ క్షేత్రమైన కాళేశ్వరం భక్తజన సంద్రంగా మారింది. సరస్వతీ నది పుష్కరాల ఏడో రోజు బుధవారం పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చి పుణ్యస్నానాలు ఆచరించారు. కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకున్నారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే బస్సులు భక్తులతో కిక్కిరిసిపోయాయి. తాత్కాలిక బస్ స్టాండ్ నుంచి ఘాట్‌కు వెళ్ళేందుకు ఉచిత బస్సులను అందుబాటులో ఉంచారు. అదనపు పోలీస్ బలగాలతో అన్నారం క్రాస్ రోడ్డు నుంచి పుష్కర ఘాట్, తాత్కాలిక బస్‌స్టాండు వరకు ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించారు. మధ్యాహ్నం వరకు తీవ్రమైన ఎండ, సాయంత్రం వర్షంతో రోడ్లన్నీ బురదమయమై భక్తులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వచ్చే నాలుగైదు రోజుల్లో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉండడంతో వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించేందుకు, అదనపు పార్కింగ్ స్థలాల ఏర్పాటుకు చర్యలు ప్రారంభించారు. వచ్చే రెండు మూడు రోజుల్లో ఇక్కడ ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉండడంతో ఎన్డీఆర్ఎఫ్, సింగరేణి బృందాలను అప్రమత్తం చేశారు. బుధవారం బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, కలెక్టర్ రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్‌ఖరే దంపతులు అంతర్వాహినిలో పుణ్యస్నానాలు చేసి స్వామివారిని దర్శించుకున్నారు. కాగా, కాళేశ్వరంలో బుధవారం సాయంత్రం ఉరుములు, మెరుపులతో వర్షం దంచికొట్టింది. దీంతో కాళేశ్వరక్షేత్రం, పుష్కర ఘాట్ పరిసరాలు జలమయమయ్యాయి. తాత్కాలిక బస్టాండ్, పార్కింగ్ స్థలం, టెంట్ సిటీ, స్టాళ్లు బురదమయ్యాయి.


## కాళేశ్వరం బ్యారేజీల మరమ్మతు

# ప్రణాళికలేవి

**నిర్ణీత గడువులోగా అందించ ని నిర్మాణ సంస్థలు**

**నేడు బ్యారేజీలను సందర్శించనున్న ఈఎన్‌సీ**

హైదరాబాద్, మే 2: కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలోని మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలకు సంబంధించి తక్షణ మరమ్మతు ప్రణాళికలను అందజేయడంలో నిర్మాణ సంస్థలు చేతులెత్తేశాయి. వానాకాలంలో బ్యారేజీల రక్షణకు ఏమేం చర్యలు తీసుకోవాలనే దానిపై ప్రణాళికలు అందించాలని ఎల్ అండ్ టీ (మేడిగడ్డ), అఫ్కాన్స్(అన్నారం), నవయుగ(సుందిళ్ల) సంస్థలను ప్రభుత్వం కోరింది. ఈ నెల 21(బుధవారం) నాటికల్లా ప్రణాళికలు అందిస్తే.. వాటి ఆధారంగా ముందుకెళ్తామని సూచించింది. అయితే, ఈ అంశంపై నిర్మాణ సంస్థల నుంచి ఎటువంటి స్పందన రాలేదు. మరోవైపు ఈ సారి ముందస్తుగా రుతుపవనాలు రానున్నాయనే సంకేతాల నేపథ్యంలో మూడు బ్యారేజీల రక్షణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఈ నేపథ్యంలో నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ(జనరల్) అనిల్‌కుమార్ సహా ఇతర అధికారులు గురువారం మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు/పంపహౌసలను పరిశీలించనున్నారు. వానాకాలంలోపు ప్రాథమికంగా ఏమేం చర్యలు తీసుకోవాలనే దానిపై క్షేత్రస్థాయిలో అధికారులకు ఆదేశాలు ఇవ్వనున్నారు



# ఉపాధి కూలీల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి...

**ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్న కేంద్ర బిజెపి ప్రభుత్వం..**
**సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్..**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21/ వైరా (అక్షరంన్యూస్)

గత ఆరు వారాల నుంచి ఉపాధి పనులు
చేస్తున్న కూలీలకు పెండింగ్ లో ఉన్న బిల్లులు వెంటనే విడుదల చేయాలని సిపిఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. మండల పరిధిలో బోడియ తండా ఉపాధి పనులు చేస్తున్న పని ప్రదేశంలో సందర్శించి కూలీలతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గత ఆరువారాల నుంచి పనిచేస్తూన్న బిల్లులు సకాలంలో అందటం లేదని, గుట్టల పక్కన వర్షపు నీరు వెళ్ళటానికి కాలువల పని కష్టంగా ఉందని కూలీలు తమ గోడును తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలు ఉద్దేశించి భూక్యా వీరభద్రం మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా పేదలకు ఉపాధి



హామీ చట్టాన్ని యూపీఏ సర్కార్ లో తీసుకురావడం జరిగిందని, నేడు కేంద్ర బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తూ బడ్జెట్లో నిధులు సక్రమంగా కేటాయించకుండా కోతలు విధించిందని విమర్శించారు, ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవడం కోసం పేదలంతా ఐక్యంగా పోరాడాలని కోరారు, పెండింగ్ లో ఉన్న ఉపాధి హామీ బిల్లులు సకాలంలో చెల్లించడం కోసం సిపిఎం ప్రజాసంఘాలు పోరాడుతుందని గుర్తు చేశారు, ఈనెల 30న ఉపాధి కూలీల సమస్యలపై వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నాను ఉపాధి కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు, అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలందరికీ అందించే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రజా సమస్యలపై సిపిఎం పోరాడుతుందని సమస్యల పరిష్కారం కోసం ప్రజలందరూ ఉద్యమాలలో కలిసి రావాలని విజ్ఞప్తి చేశారు, అనంతరం ఉపాధి హామీ టెక్నికల్ ఆఫీసర్ కు ఫోన్ ద్వారా సమస్యలను వివరించి, వేతనాలు తగిన స్థాయిలో అందించే విధంగా చర్యలు చేపట్టాలని కోరారు, కార్యక్రమంలో సిపిఎం తనికెళ్ల గ్రామ నాయకులు యాస వెంకటేశ్వర్లు ఉపాధి కూలీలు ధరావత్ శ్రీను, ధరావత్ సక్క, అజ్మీర రాముడు, ధరావత్ రాం లాల్, వాంకుడోత్ సుభాని, ధరావత్ సరోజ, భూక్యా వీరన్న తదితరులు పాల్గొన్నారు,

# రాష్ట్ర సచివాలయం వద్ద రాజీవ్ గాంధీకి నివాళు లర్పించిన..మంత్రి పొంగులేటి ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి





ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)

దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం రాష్ట్ర సచివాలయం ఎదుట రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో కంప్యూటరైజేషన్, టెలీ కమ్యూనికేషన్స్ విప్లవానికి ఆధ్యులని, ఐటీ రంగానికి పునాదులు వేసిన మార్గదర్శి అని..
ఆ మహనీయుడి సేవలను గుర్తు చేసుకున్నారు.

# తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు..



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 /తల్లాడ (అక్షరంన్యూస్)

తల్లాడ పట్టణం బుధవారం రాజీవ్ గాంధీ వర్ధంతి సందర్భంగా తల్లాడ లోని వారి విగ్రహం వద్ద తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ ఆధ్వర్యంలో వారి విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులు అర్పించిన
తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. అనంతరం భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ దేశానికి చేసిన సేవలు గురించి తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ ఆధునిక భారతదేశానికి పునాదులు వేసి అణగారిన బతుకుల్లో వెలుగులు నింపి ఆఖరి క్షణం వరకు దేశం కోసం బతికిన మహా నేత అని భారతదేశాన్ని అనేక రంగాల్లో అభివృద్ధి చేసిన ధ్రువతార ఐటీ రంగానికి



పునాదులు వేసిన మార్గదర్శి దేశానికి దిశా నిర్దేశం చూపించి డిజిటల్ ఇండియా మరియు కంప్యూటర్ విప్లవ పితామహుడు, ఆధునిక భారతదేశ సృష్టికర్త దేశ సేవలో ప్రాణ త్యాగం చేసిన ధీరోధాత నవయుగ స్ఫూర్తిప్రదాత భారతదేశ దివంగత ప్రధానమంత్రి భారతరత్న స్వర్గీయ రాజీవ్ గాంధీ అని వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో
తల్లాడ మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు రాయల రాము, కటిక కిరణ్ కుమార్, మండల యూత్ అధ్యక్షుడు వారాల అజయ్, అంజయ్య, ఎర్రి కృష్ణారావు, బుజ్జిబాబు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# అనాథ పెళ్ళికి పుస్తె మట్టెలు పంపిణీ

**రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ ఎం సి మెంబెర్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు**



పెద్దపల్లి ప్రతినిధి మే 21 అక్షరం న్యూస్

పెద్దపెల్లి జిల్లా రామగుండం మండలంలో గల తబిత అనాథాశ్రమములో పెరిగిన నక్క మానస వివాహం పెద్దపల్లి జిల్లా కలెక్టర్ శ్రీ కోయ శ్రీ హర్ష గారి ఆధ్వర్యంలో ఈ రోజు అంగరంగ వైభవంగ జరిగింది. తల్లి తండ్రి లేని ఈ అమ్మాయికి పెళ్ళికి దాతలు తమ వంతు సహాయం చేయాలనీ జిల్లా కలెక్టర్ గారు ఇచ్చిన పిలుపు మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ స్టేట్ మేనేజింగ్ కమిటీ మెంబెర్ ఎరబాటి వెంకటేశ్వర్ రావు గారు స్పందించి హిందూ వివాహ సంప్రదాయంలో అతిముఖ్యమైన పుస్తె మట్టెలను 35000/- రూపాయలతో చేయించి మానసకు అందించారు. ఈ సందర్భంగా ఎరబాటి వెంకటేశ్వర్ రావు గారి దాతృత్వనికి పెద్దపల్లి జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ కావేటి రాజగోపాల్, జనరల్ సెక్రటరీ సాదుల వెంకటేశ్వర్లు మరియు సభ్యులు ఆయనను అభినందించారు.

# ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో వైరా లో జాబ్ మేళాను జయప్రదం చేయండి..

**కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గ్రంధి ప్రవీణ్**



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 /వైరా (అక్షరంన్యూస్)

వైరా నియోజవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ఆధ్వర్యంలో రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చొరవతో వైరా లో జరుగు జాబ్ మేళా ను జయప్రదం చేయాలని కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు గ్రంధి ప్రవీణ్ తెలిపారు సింగరేణి కాలరీస్ సహకారంతో జరుగు జాబ్ మేళాలో 80 ప్రైవేట్ సంస్థ సహకారంతో యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం ఉద్దేశంతో జాబ్ మేళా నిర్వహిస్తున్నారు అని తెలిపారు శనివారం ఉదయం 9 గంటల నుండి ప్రభుత్వ ఉన్నత పాఠశాల నందు జాబ్ మేళా నిర్వహిస్తారని ప్రవీణ్ తెలిపారు క్యూ ఆర్ కోడ్ ద్వారా నిరుద్యోగ యువకులు అప్లై చేసుకుని 9 గంటల నుండి ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని సెలెక్ట్ అయిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తారని తెలిపారు కావున నిరుద్యోగ యువత అవకాశాన్ని వినియోగించుకుని తమ భవిష్యత్తుకు బంగారు బాటలో నిర్మించుకోవాలని తెలిపారు

# కేంద్ర ప్రభుత్వం పెట్టిన యూనిక్ ఐడి నెంబర్ను ప్రతి ఒక్క రైతు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి..

**ఆపతి వెంకట రామారావు భాజపా నాయకులు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21/ తల్లాడ (అక్షరంన్యూస్)

ప్రతి రైతుల కమతాలకు ప్రత్యేక గుర్తింపు సంఖ్యను ఇవ్వాలనే ఆలోచనతో ఈనెల 5వ తారీఖు నుండి కేంద్ర ప్రభుత్వం ప్రతి కమతానికి ఒక యూనిక్ ఐడి నెంబర్తో దేశవ్యాప్తంగా గుర్తింపు కార్డును అందజేయుచున్నది ఇదే ప్రక్రియఅన్నారుగూడెం గ్రామములో గత వారం రోజుల నుండి రైతు వేదికలో వ్యవసాయ విస్తర అధికారి హసీనా బేగం రైతులకు అందుబాటులో ఉండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయుచున్నారు.బుధవారం రైతు వేదికలో భాజపా నాయకులు ఆ పతి వెంకట రామారావు రిజిస్ట్రేషన్ ప్రక్రియను పరిశీలించినారు రైతులందరూ కూడా ఈ అవకాశాన్ని వినియోగించుకొని రైతు వేదికల వద్దకు వచ్చి రైతులు కు కేంద్రం ప్రవేశపెట్టిన బహుళ ఉపయోగకరమైన కార్డులను పొందగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పలువు రైతులు తుమ్మలపల్లి వెంకటేశ్వర్లు దుగ్గిన్నె వెంకటయ్య దొబ్బల రమేష్ చిలుకూరి రాములు తదితరులు పాల్గొన్నారు.



# ఆడపిల్ల పుడితే ఇంటికి భారం కాదు

## జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**అమ్మాయిని ఇంటికి మహాలక్ష్మిలా భావించాలి..**
**పురుషులతో పోటీపడుతూ ప్రతి రంగంలో మహిళలు ముందంజలో నిలుస్తున్నారు...**
**వైరా మండలం రెబ్బవరం గ్రామంలో ఆడపిల్ల జన్మించిన తల్లిదండ్రుల ఇంటికి వెళ్లి స్వీట్ బాక్స్ అందించి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)

ఆడపిల్ల పుడితే భారం కాదు ఇంటికి మణిహారం అని, అమ్మాయితో ఇంటికి మహలక్ష్మి వచ్చిందని భావించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.

ఆడపిల్లలు పుట్టడం అదృష్టమని తెలుపుతూ ప్రతి బుధవారం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న మా పాప - మా ఇంటి మణిదీపం కార్యక్రమంలో భాగంగా వైరా మండలం రెబ్బవరం గ్రామంలో అనుషా కుటుంబ సభ్యులు, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్త అందంగా ఇంటిని ఆలంకరించి ఆడపిల్లలను పుట్టనిద్దాం.. ఆడపిల్లలను పెరగనిద్దాం అనే నినాదాలతో ముగ్గులు వేసి కలెక్టర్ కు ఘన స్వాగతం పలికారు. గుత్తా ఉషారాణి, సాయి ప్రణీత్ ల దంపతులకు 10మార్చి, 2025న ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి, వారి ఇంటికి వచ్చిన జిల్లా కలెక్టర్,
పాప తల్లిదండ్రులతో పాటు అమ్మమ్మ, తాతయ్య, బంధువులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. చేతులతో పాపను ఎత్తుకొని పాప చిరునవ్వుకు కలెక్టర్ మురిసిపోయారు. సమాజానికి ఆడపిల్లల ఆవశ్యకత ఏలాంటిదో వివరించారు. లిజిల్లా వ్యాప్తంగా ఆధికారులు ఈ కార్యక్రమంలో చిన్నారులను ఆశీర్వదించడం, సంతృప్తి కలుగుతుందని సంతోషాన్ని పంచుకున్నారు.లి కలెక్టర్ మా పాప మా ఇంటి మణిదీపం ఆలోచనతో పాటు ఆచరణ పట్ల గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూలి, అమ్మాయిలను మగవారితో సమానంగా విద్య, వైద్యం, న్యాయం, సంరక్షణ, సామాజిక ఎదుగుదల అంశాల పై అవకాశాలు కల్పించాలని అన్నారు. ఆడపిల్లలే ఇంటికి మణి దీపాలు ప్రస్తుత ఆధునిక యుగంలో అన్ని రంగాలలో పురుషులతో సమానంగా పోటీపడుతూ దూసుకెళ్తున్న మహిళలు ఏ రంగంలో తక్కువ కాదు అని నిరూపిస్తున్నారని అన్నారు. కుటుంబ వ్యవస్థలో, సమాజం అత్యాధునిక అభివృద్ధిపథంలో కొనసాగటానికి ప్రధాన భూమిక మహిళలదే అని. మహిళలను బాల్యం నుండే ప్రోత్సహించి దేశ అభ్యున్నతికి అందరూ కృషి చేయాలని తెలియజేశారు.

ఆడబిడ్డలను గొప్ప స్థానంలో ఎదిగేందుకు ఎవరికి తక్కువ కాకుండా పెంచాలని, మనం ఆశించే మార్పు మన ఇంటి నుండే ప్రారంభించాలని, ఆడబిడ్డ కుటుంబానికి అమ్మగా ఉంటుందని, అన్ని బంధాలకు మాతృప్రేమ పంచేవారని అన్నారు. సమాజంలో అమ్మాయి పుడితే అదృష్టంగా భావించాలని కలెక్టర్ సూచించారు.



మహిళా శిశు సంక్షేమం కోసం ప్రభుత్వాలు అనేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని, జిల్లాలో ఏ ఇంట్లో ఆడపిల్ల పుట్టినా జిల్లా అధికారులు వెళ్లి తల్లిదండ్రులకు స్వీట్ బాక్స్ ఇచ్చి, మంచి సందేశం అందించాలని, మహాలక్ష్మి ఇంట్లో పుట్టినందుకు శుభాకాంక్షలు తెలిపాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించామని కలెక్టర్ తెలిపారు.

అనంతరం పాప తల్లిదండ్రులు మాట్లాడుతూ, మా ఇంటికి కలెక్టర్ వచ్చి మా పాపకు ఆశీస్సులు అందించి, పాప భవిష్యత్తు గురించి చెప్పడం ఎంతో సంతోషంగా ఉందని, కలెక్టర్ చెప్పిన విధంగా మా పాపను మంచిగా చదివించి ఉన్నత స్థాయిలో ఉండే విధంగా తీర్చిదిద్దుతామని, పాప పెద్దయిన తర్వాత ఇంటికి కలెక్టర్ గారే స్వయంగా వచ్చి దీవించి వెళ్లారని తెలిపి ఈ నాటి మధుర క్షణాలను పంచుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, సాంఘీక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్యనారాయణ, వైరా తహసీల్దార్ శ్రీనివాస్ రావు, ఐసిడిఎస్ సూపర్వైజర్ శ్రీలక్ష్మి, ఆశా కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సీతారామ కెనాల్ పెండింగ్ భూసేకరణ వేగవంతం చేయాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం మే 21 (అక్షరం న్యూస్)**



సీతారామ ఎత్తిపోతల పథకం కెనాల్ భూసేకరణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం సీతారామ ఎత్తిపోతుల పథకం కెనాల్ భూ సేకరణ పై ఇరిగేషన్ మరియు సర్వే అధికారులతో కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సీతారామ కెనాల్ నిర్మాణానికి భూసేకరణ కోసం గ్రామసభలు నిర్వహించాలన్నారు. జిల్లావ్యాప్తంగా వారం రోజుల్లోగా గ్రామసభలు నిర్వహణ పూర్తి చేయాలన్నారు. కాల్వల ఏర్పాటుతో రైతులకు భూమి విలువ పెరుగుతుందని అవగాహన కల్పించాలన్నారు. ఇరిగేషన్ అధికారులు సర్వేయర్లు సమన్వయంతో భూసేకరణ పూర్తి చేయాలని ఆదేశించారు. సర్వేయర్లకు అవసరమైన ఆధునిక యంత్ర పరికరాలు, లాప్టాప్ లు అందజేస్తామన్నారు. భూ సర్వే లో ఆధునిక పద్ధతులను అవలంబించి వేగవంతంగా భూ సర్వే పూర్తి చేయాలన్నారు. భూ సర్వే లో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఇరిగేషన్ అధికారులు జిల్లావ్యాప్తంగా ఉన్న చెరువులలో పూడిక తీయు విధంగా ప్రణాళికలు చేపట్టాలని ఆదేశించారు. చెరువుల వద్ద మార్కింగ్ ఏర్పాటు చేసి అవసరమైన రైతులకు పొలాల్లో ఉపయోగించుకునేందుకు మట్టిని తీసుకు వెళ్లే విధంగా పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలన్నారు. చెరువులన్నిటిలో పూడిక తీయడం ద్వారా నీటి నిల్వలు పెంచుకోవచ్చని ఆయన అధికారులకు సూచించారు. అధికారులందరూ దీనిని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి అన్ని చెరువుల్లో పూడిక తీత పనులు చేపట్టాలన్నారు. చెరువులు మరియు కాలువల వెంట సుబాబులు, తంగేడు తాటి చెట్లను విస్తృతంగా నాటే విధంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా కాల్వల వెంట పిల్ల కాలువల నిర్మాణం మరియు పరిశుభ్రత పాటించాలని అధికారులను ఆదేశించారు. రానున్న వర్షాకాలంలో ముందు జాగ్రత్త చర్యలో భాగంగా అవసరమైన సాండ్ బ్యాగులు అందుబాటులో ఉండే విధంగా అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమీక్ష సమావేశంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ లు కాశయ్య, సుమ, ఇరిగేషన్ శాఖ ఎస్సీ శ్రీనివాస్ రెడ్డి, ఈ ఈలు అర్జున్ రావు, సురేష్ కుమార్ అశ్వరావుపేట, ఇల్లందు ఈఈ చారి, డిఈ లు,సర్వేయర్లు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్ సాగుపై రైతులకు మెగా డ్రైవ్





### 10 ఎకరాలు ఆయిల్ పామ్ సాగుతో, ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగితో సమానం

### జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జంగా కిషోర్

**భద్రాద్రి కొత్తగూడెం మే 21 (అక్షరం న్యూస్)**

టేకులపల్లి మండలం చింతోని చెలక గ్రామంలో గోద్రెజ్ కంపెనీ ఆధ్వర్యంలో ఆరెకట్ల శ్రీనివాస్ అనే రైతుకు చెందిన 10 ఎకరాల ఆయిల్ ఫామ్ వ్యవసాయ క్షేత్రంలో మెగా ఆయిల్ ఫామ్ డ్రైవ్ ను బుధవారం నిర్వహించారు. ఈ మెగా డ్రైవ్ కి ముఖ్య అతిథిగా జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖ అధికారి జంగా కిషోర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ సాగు వల్ల కలిగే ప్రయోజనాలను, లాభాలను, ప్రభుత్వ రాయితీలను రైతులకు కులంకుషంగా వివరించారు. ఆయిల్ పామ్ తోటలు ఒకసారి వేసుకుంటే 4వ సంవత్సరము నుండి 35 సంవత్సరాల వరకు ఆదాయం పొందవచ్చునని, ఈ ఆయిల్ పామ్ పంటకు కోతులు, దొంగలు బెడద ఉండదని, వర్షాల వలన పంట నష్టం ఉండదని, రైతుకు రూ.1,00,000/- నుండి రూ.1,50,000/- వరకు ఎకరానికి స్థిరమైన ఆదాయం వచ్చునని, ఆయిల్ పామ్ తోటలో 3 సంవత్సరాల వరకు అంతర పంటల సాగుతో లాభం పొందవచ్చునని తెలియజేశారు. 4 సంవత్సరాల వరకు పంట యాజమాన్యం, నిర్వహణ, అంతర పంటల సాగుకు గాను ఎకరానికి రూ. 4200/-ల చొప్పున ప్రభుత్వం రాయితీ అందజేయబడునని, మొక్క జొన్న పంటకు ఆశించే కత్తెర పురుగు, పత్తి పంట ఆశించే గులాబీ రంగు పురుగుల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, మొక్క జొన్న, పత్తి సాగు చేపట్టే రైతులందరూ ఆయిల్ పామ్ సాగునకు మొగ్గుచూపాలని సూచించారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆయిల్ పామ్ ధర టన్నుకు రూ.20,000/- నుండి రూ.21,000/- వరకు ఉన్నదని, నీటి వసతి గల ప్రతి ఒక్క రైతు ఆయిల్ పామ్ చేపట్టుటకు మొగ్గుచూపాలన్నారు. నిర్వహణ, యాజమాన్యం, ఎరువులు, కూలీ ఖర్చులు చాలా తక్కువగా ఉంటుందని, ఒక ఎకరానికి 8-10 టన్నులు దిగుబడి వస్తుందని, బ్యాంకులు కూడా లోన్లు ఇవ్వడానికి ముందుంటాయని,

ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు కూడా ఈ జిల్లాలోనే రెండు ఉన్నాయని తెలిపారు. 10 ఎకరాలు ఆయిల్ పామ్ సాగులో ఉన్నట్లైయితే ఒక సాఫ్ట్ వేర్ ఉద్యోగితో సమానంగా ఆదాయం పొందవచ్చునని, ఆయిల్ పామ్ మొక్కలు అందుబాటులో ఉన్నాయని, ఫీల్డ్ ఆఫీసర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని తెలియజేశారు ఆసక్తిగల రైతులు ఫీల్డ్ ఆఫీసర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

# సైబర్ నేరాల బారిన పడకుండా ప్రజలను నిత్యం అప్రమత్తం చేస్తూ ఉండాలి.

### రోహిత్ రాజు ఐపీఎస్.








**చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించిన జిల్లా ఎస్పీ .**

**భద్రాద్రి కొత్తగూడెం మే 21 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ చుంచుపల్లి పోలీస్ స్టేషన్ ను బుధవారం ఆకస్మిక సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చుంచుపల్లి పోలీస్ స్టేషన్ పైన ఉన్న డిస్ట్రిక్ట్ సైబర్ క్రైమ్స్ కో-ఆర్డినేషన్ సెంటర్ ను సందర్శించారు.ఇప్పటివరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లలో నమోదైన సైబర్ నేరాల వివరాలను అట్టి కేసుల పురోగతిని గురించి అడిగి తెలుసుకున్నారు.ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లాలోని పోలీసు అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయం పాటిస్తూ అవగాహనా కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సైబర్ క్రైమ్ కో-ఆర్డినేషన్ సెంటర్ అధికారులకు సూచించారు.కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ వెంకటేశ్వర్లు,సైబర్ క్రైమ్స్ ఇన్స్పెక్టర్ జితేందర్,ఎస్సై ఉమ పాల్గొన్నారు.

## గుత్తా వారి తేనీటి విందులో పాల్గొన్న ...టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)**

సిద్దారం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా వసంతరావు, సుజాత దంపతుల నూతన గృహ ప్రవేశం ఇటీవల జరగగా, వారి ఆహ్వానం మేరకు తేనీటి విందులో పాల్గొని, నూతన గృహప్రవేశం సందర్భంగా వారి కుటుంబానికి శుభాకాంక్షలు టిజీ ఐడిసీ

చైర్మన్ మువ్వా విజయబాబు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## కొల్లి నరసింహారావు ని పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు..



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)**

పట్టణంలోని అయ్యగారుపేటకు చెందిన కొల్లి నరసింహారావు ని

వారి నివాసానికి వెళ్లి టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ఆయనను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## బత్తుల వీరయ్య సతీమణి మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, సుజాతనగర్ మండల బిఆర్ఎస్ నాయకులు, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ బత్తుల వీరయ్య సతీమణి త్రివేణి మృతి పట్ల బిఆర్ ఎస్ మాజీ లోక్ సభాపక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు సంతాపం తెలిపారు . ఈ విషాద సమయంలో బత్తుల వీరయ్య కుటుంబానికి ధైర్యాన్ని, మనోబలాన్ని దేవుడు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు. బత్తుల వీరయ్య కుటుంబానికి నామ తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# కలసి నడిస్తే నాయకత్వం బలపడుతుంది

### జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య

**భద్రాచలం మే 21 (అక్షరం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలం నియోజకవర్గ భద్రాచలం పట్టణం లోని తెలంగాణ టూరిజం ఫంక్షన్ హాల్లో మే 2025 మే 21 బుధవారంన కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణానికి సంబంధించిన కీలక సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర అటవీ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పోదెం వీరయ్య అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, ప్రత్యేక అతిథులుగా టిపిసిసి ఆధ్వర్యంలో నియమితులైన జిల్లా అబ్జర్వర్లు టిపిసిసి ఉపాధ్యక్షులు డా. శ్రవణ్ కుమార్ రెడ్డి, టిపిసిసి జనరల్ సెక్రటరీ ప్రమోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజకవర్గం లోని అన్ని మండలాల స్థాయి కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణ ప్రక్రియలో భాగంగా, మండల అధ్యక్షులు, టౌన్ అధ్యక్షులు మరియు ఏ-బ్లాక్, బీ-బ్లాక్ అధ్యక్ష పదవులకు ఆసక్తి ఉన్న ఆశావహుల నుండి అధికారికంగా దరఖాస్తులను స్వీకరించారు.అభ్యర్థులందరూ తమ దరఖాస్తులను పార్టీ గైడ్లైన్స్ ప్రకారం సక్రమంగా సమర్పించారు. పార్టీ బలోపేతానికి, కార్యకర్తల అభిప్రాయాలను గౌరవిస్తూ, దరఖాస్తులను అబ్జర్వర్లకు అందజేశారు. కార్యక్రమంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా హాజరయ్యారు. కార్యక్రమం శ్రద్ధాభక్తులతో, పార్టీ పరిపాలనా పద్ధతులకు అనుగుణంగా, విజయవంతంగా ముగిసింది. ఇలాంటి కార్యక్రమాల ద్వారా పార్టీ పునర్నిర్మాణం పటిష్టంగా జరుగుతుందని, అందరితో కలసి నడిస్తే నాయకత్వం బలపడుతుందని నాయకులు ఆకాంక్షించారు.



# 26 న పాల్వంచలో జిల్లా సబ్ జూనియర్ డే - నైట్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ .......

**భద్రాద్రి కొత్తగుడెం జిల్లా మే, 21 (అక్షరంన్యూస్)**


BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

Chairman G.V.K.MANOHAR RAO | President G.RADHAKRISHNA | Treasurer B.H.RAO | General Secretary K.MAHIDHAR

CIRCULAR

We are glad to inform you that the Bhadradri Kothagudem District Athletic Association is proposed to conduct DISTRICT SUB JUNIOR DAY & NIGHT ATHLETIC CHAMPIONSHIP 2025 on 26.05.2025 from 5.00 pm to 8.00 pm at Srinivasa Colony District Sports Authority Mini Stadium,Palvancha to pick up Bhadradri Kothagudem District Athletic Teams take part 11th Telangana State Sub Junior Athletic Championship to be held on 01.06.2025 Gymkhana Grounds,Hyderabad.

The following events will be conducted for various age groups:-

| Boys & Girls under 8 years | Boys & Girls under 10 years | Boys & Girls under 12 years |
|---|---|---|
| 60M | 60M | 60M |
| 200M | 300M | 300M |
| Standing Broad Jump | Long Jump(5Mts approach) | 600M |
| Standing Tennis Ball Throw | Kids Javelin(5Mts approach) | Long Jump (5Mts approach) |
| | | Shot put(Standing) |
| | | Kids Javelin (5 Mts approach) |

GENERAL:
1) This Championship is open to all for Bradradri Kothagudem District athletes only.
2) No Entries fee for participation
3) First Three places winners will be presented with Merit Certificates & Medals
4) The athletes should bring their age proof certificates before Age verification committee.
5) Boys & Girls under 8 years Born between 02.06.2017 to 01.06.2019
6) Boys & Girls under 10 years Born between 02.06.2015 to 01.06.2017
7) Boys & Girls under 12 years Born between 02.06.2013 to 01.06.2015
8) The athletes are advised to report on 26.05.2025 at 4.30 pm at the venue and for further Details contact Shri P.Nagender Athletic Coach : 9328616737

K.MAHIDHAR
General Secretary
BHADRADRI KOTHAGUDEM DISTRICT ATHLETICS ASSOCIATION

భద్రాద్రి కొత్తగుడెం జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 26వ తేదీ గురువారం సాయంత్రం 5 నుండి 8 గంటల వరకు పాల్వంచ ,శ్రీనివాస కాలనీ ,జిల్లా స్పోర్ట్స్ అథారిటీ గ్రౌండ్స్ నందు జిల్లా సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ నిర్వహిస్తారని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరి కె.మహిధర్ తెలిపారు .ఈ ఎంపికలు 8 సంవస్త్రలా లోపు బాల ,బాలికలు 60 మీటర్లు, 200 మీటర్లు పరుగు పందెం ,బాల్ త్రొ ,స్టాండింగ్ లాంగ్ జంపు ,10 సంవస్తల లొపు బాల ,బాలికలకు 60 మీటర్లు,300 మీటర్లు పరుగు పందెం, లాంగ్ జంపు ,కిడ్స్ జవెలిన్ 12 సంవస్తల లొపు బాల ,బాలికలకు 60 మీటర్లు,300 మీటర్లు,600 మీటర్లు ,లాంగ్ జంపు ,కిడ్స్ జవెలిన్ ,షాట్ పుట్ అంశాలలో పోటిలు నిర్వహిస్తారని ,పోటిలలో విజేతలకు మెడల్స్ మరియు మెరిట్ సర్టిఫికెట్లు బహుకరిస్తామని అంతేకాక ప్రతిభ చూపినవారిని జూన్ 1 వ తేది హైదరాబాద్ ,జింఖానా గ్రౌండ్స్ లో జరగబోవు రాష్ట్ర సబ్ జూనియర్ అథ్లెటిక్స్ చంపియన్షిప్ కు పంపుతామని తెలిపారు.కావున జిల్లా లొని క్రిడాకారులు ఈ నెల 26 న సాయంత్రం 5 గంటల కు అథ్లెటిక్ కోచ్ పి . నాగేంధర్ , 9963659598 రిపోర్టు చేయలని,వివరాలకు అర్గనైజింగ్ సెక్రటరి బి.హనుమంతరావు ను 7207402792 సంపాదించాలని తెలిపారు.

# నకిలీ విత్తనాలు పురుగు మందులను అరికట్టాలి...

## తెలుగుదేశం పార్టీ పాలేరు నియోజకవర్గ భాద్యులు కొండబాల కరుణాకర్



**ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)**

రైతులకు వ్యవసాయసీజన్ మొదలైందని నకిలీ విత్తనాలను అరికట్టాలని తెలంగాణ ప్రభుత్వాన్ని ఒక ప్రకటనలో కొండబాల కరుణాకర్ డిమాండ్ చేసారు . ఆరుగాలం యండనక వాన అనక రైతులు కష్టపడి అప్పులు చేసి విత్తనాలు కొంటే అవి నకిలీ విత్తనాలు అయి పంట పండక రైతులు తను చేసిన కష్టం హృదానే కాక అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకుంటున్నారని కావునా విత్తనాలు పురుగు మందులు అమ్మే డీలర్ల పై ప్రభుత్వ అధికారులు సంబందిత వ్యవసాయ శాఖ అధికారులు నకిలీ విత్తనాలు అమ్మే డీలర్లను కనిపెట్టి చర్యతీసుకొని కేసు పెట్టాలని వారు డిమాండ్ చేసారు. ఒక పక్క నకిలీ విత్తనాలతో పంట పండగక పోవటం పండిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక పోవటం తో దిక్కుతోచని స్థితిలో రైతులు వున్నారని రైతుకి గిట్టుబాటు ధరలు కల్పించాలని వారు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు లేని యడల రైతుల పక్షాణ తెలుగుదేశం పార్టీ పోరాడుతుదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు .

# బైక్‌ను ఆటో ఢీకొని ఓ మహిళ మృతి..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 21 /తల్లాడ (అక్షరంన్యూస్)**



తల్లాడ : బైక్ ను ఆటో ఢీకొని ఓ మహిళ మృతి చెందింది. ఈ ఘటన బుధవారం తల్లాడ మండలంలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధిర మండలం జాలిముడి గ్రామానికి చెందిన జీడిమెట్ల సత్యవతి (67) అదే గ్రామానికి చెందిన సంగెపు రాంబాబు బైక్ పై జూలూరుపాడు మండలం కాకర్ల లోని తన కూతురు ఇంటికి వెళుతుండగా తల్లాడ, కొత్తగూడెం రహదారిపై నరసరావుపేట సమీపంలో వీరు ప్రయాణిస్తున్న బైక్ ను వెనక నుండి ఆటో డీ కొట్టింది. ఈ ప్రమాదంలో రోడ్డుపై పడిపోయిన సత్యవతి తలకు బలమైన గాయం కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. రాంబాబుకు స్వల్ప గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న తల్లాడ పోలీసులు వివరాలు సేకరించి పోస్టుమార్టం కై మృతదేహాన్ని మధిర గవర్నమెంట్ హాస్పటల్ కు తరలించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ జేవియర్ తెలిపారు.

# సైబర్ మోసల పట్ల అప్రమత్తంగా ఉండాలి: ఎస్.ఐ.కొండా విజయ్



**మద్నూర్ /మే 21 (అక్షరం న్యూస్ -కామారెడ్డి )**

ప్రజలు సైబర్ మోసలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని మద్నూర్ ఎస్. ఐ. కొండా విజయ్ మండల ప్రజలకు అవగాహన కల్పించడం జరిగింది. బుధవారం రోజున మద్నూర్ ఉమ్మడి డోంగ్లీ మండల కేంద్రంలో ప్రజలకు సైబర్ నేరాళ్ల అధికావడం పట్ల ప్రజలు ఆన్లైన్, ఆఫ్లైన్ మోసలకు గురి కాకుండా జాగ్రత్తలు పాటించాలని కోరారు. పోలీస్ శాఖ సూచించే సూచనలు, సలహాలు పాటించి సురక్షితంగా ఉండాలని కోరారు. సైబర్ నేరగాళ్ళు రక రకాల విధానాలతో వారు ప్రజలకు మోసం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారని తెలిపారు. వ్యక్తిగత డిటైల్స్, బ్యాంకు, ఆధార్, ఓటీపీ లాంటి సమాచారం కొత్త వారికి ఇవ్వరాదని తెలిపారు. ఫోన్లకు వచ్చే లింకులను ఓపెన్ చేయరాదని తెలిపారు సైబర్ మోసల పై అవగాహన లో ఎస్. ఐ. కొండా విజయ్, పోలీస్ సిబ్బంది, రెవిన్యూ శాఖ ఆర్. ఐ. సాయి బాబా, మండల కేంద్ర ప్రజలు పాల్గొన్నారు.

# రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు

## పంపిణీ చేస్తున్న ...ఎమ్మెల్యే రాగమయి

### అధికారుల సలహాలు తీసుకొని రైతులు వ్యవసాయ పనులు చేయండి... సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్..

**ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 21 /తల్లాడ ( అక్షరంన్యూస్)**



తల్లాడ:వ్యవసాయ అధికారులు, సిబ్బంది సలహాలు ఎప్పటికప్పుడు తీసుకొని రైతులు వ్యవసాయ పనులు చేయాలని సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. బుధవారం తల్లాడ మండలం గంగదేవిపాడు సొసైటీ పరిధిలోని రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వర్షాలకు రైతులు ఇబ్బందులు పడ్డారని, స్థానిక పరిస్థితులు అనుకూలంగా రైతులు వ్యవసాయం చేయాలన్నారు. పంటలో అధిక దిగుబడులు పొందాలనే ఉద్దేశం తోనే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు పచ్చిరొట్ట విత్తనాలు అందజేస్తుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు పక్షపాతి అని దేశంలో ఎక్కడా లేని విధంగా రుణమాఫీ చేసి, రైతు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలు ద్వారా ప్రభుత్వమే నేరుగా కొనుగోలు చేసి రైతు అభివృద్ధికి తోడ్పడుతుందని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, జిల్లా మంత్రుల సహకారంతో సత్తుపల్లి నియోజకవర్గం అభి వృద్ధి చెందుతుందని అన్నారు. వ్యవసాయ ఆఫీసర్లు రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో కల్లూరు చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి,తహసిల్దార్ సురేష్ కుమార్, ఎంపీడీవో సురేష్ బాబు, ఎస్సై బి.కొండలరావు,ఏవో ఎండి తాజుద్దీన్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాపా సుధాకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దగ్గుల రఘుపతి రెడ్డి, గంగదేవి పాడు సొసైటీ చైర్మన్ తూము వీరభద్రరావు, కొమ్మినేని ప్రభాకర్ రావు, దుండేటి వీరారెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా యువజన నాయకులు రాయల రాము,కటిక కిరణ్ కుమార్,అడపా అనిల్ చౌదరి, ఎక్కిరాల నాగేశ్వరరావు, బండి బాలశౌరి, మండల యూత్ ఉపాధ్యక్షుడు వారాల అజయ్, అంజయ్య, ఎర్రి కృష్ణారావు, బుజ్జిబాబు, ఏఈఓ లు,రైతులు తదితరులు పాల్గొన్నారు.






# మండేల గూడెంలో పెద్దమ్మ తల్లి ఉత్సవాలు

## ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్)మే 21:**



మదిరాజ్ ల ఆరాధ్య దైవం శ్రీ పెద్దమ్మ తల్లి అని, ఆ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని మండేలగూడెంలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న శ్రీ పెద్దమ్మ తల్లి పండుగ తొమ్మిదవ వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం జరిగిన అమ్మవారి పట్నాలతో పాటు బోనాల ఉత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి హాజరై పెద్దమ్మ తల్లి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ ఆరాధ్య దైవమైన శ్రీ పెదమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమన్నా రు, పాడి పంటలతో, పిల్ల పాపలతో ప్రతి ఒక్కరిని చూడాలని వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు, ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. కార్యక్రమంలో గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, మాజీ జెడ్పిటిసి లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోళ్ల రవి గౌడ్, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకుడు బోనాసి క్రాంతి కుమార్ ఉత్సవ కమిటీ అధ్యకుడు డ్యాగల రాజశేఖర్. ప్రధాన కార్యదర్శి పర్శ సురేష్, ఉత్తేప సత్యనారయణ, పర్శ చంద్రయ్య, పిట్టల బిక్షపతి, చింతకాయల శేఖర్, పిట్టల కనకయ్య, బోళ్ల కుమార్ మడికంటి మహేందర్, డ్యాగల శ్రీను, బోయిన భూపాల్, పిట్టల సిద్దులు, బోళ్ల కుమారస్వామి.పర్శ రమేష్. దాసరి అజయ్. బోళ్ల నర్సింగం తదితరులు పాల్గొన్నారు.

# వైరాలో భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి...

### రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు... వైరా కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 /వైరా (అక్షరంన్యూస్)**





భారత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ 35 వ వర్ధంతి సందర్భంగా వైరా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.భారత మాజీ ప్రధాని స్వర్గీయ రాజీవ్ గాంధీ 35 వర్ధంతి సందర్భంగా వారి విగ్రహానికి ఘన నివాళి అర్పించిన మండల కాంగ్రెస్ పట్టణ కాంగ్రెస్ నాయకులు ఈ సందర్భంగా పలువురు రాజీవ్ గాంధీ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... రాజీవ్ గాంధీ ప్రభుత్వం ఆధునీకరణ, ఉదారీకరణలపై దృష్టి సారించింది. కంప్యూటర్లు, టెలికమ్యూనికేషన్లు వంటి రంగాలలో అతను అనేక ముఖ్యమైన సంస్కరణలను ప్రవేశపెట్టాడు. రాజీవ్ గాంధీని భారతదేశంలో సమాచార విప్లవ పితామహుడిగా పరిగణిస్తారు. దేశంలో కంప్యూటరైజేషన్, టెలికమ్యూనికేషన్ విప్లవం యొక్క ఘనత అతనికే చెందుతుంది. అతను విదేశీ విధానంలో చురుకైన పాత్ర పోషించాడు, శ్రీలంక, సోవియట్ యూనియన్ తో సంబంధాలను మెరుగుపరచడానికి కృషి చేశాడు. స్థానిక స్వపరిపాలన సంస్థల్లో మహిళలకు 33% రిజర్వేషన్లు కల్పించేందుకు కృషి చేశారు. రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయస్సును 21 ఏళ్ల నుంచి 18 ఏళ్లకు తగ్గించి యువతకు ఎన్నికల్లో ఓటు హక్కు కల్పించారని ఆయన సేవలను కొనియాడారు... ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, సూతకాని జైపాల్, దొడ్డ పుల్లయ్య, కట్ల రంగారావు, పమ్మి అశోక్, బోళ్ళ గంగారావు, పాలేటి నరసింహారావు, పణితి శ్రీను, పల్లపు కొండలు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, ఆది ఆనందరావు, ధర్నా రాజశేఖర్, సంగెపు వెంకన్న, పువ్వాళ్ళ రాము, కన్నెగంటి నగేష్, కొమరనేని కిరణ్, నారా పోగు రవి, సయ్యద్ అన్వర్, వెంగళ కృష్ణ, మెరుగు వెంకటి, బత్తుల నాగరాజు, బండారు తిరుపతిరావు, ఏదునూరి చిన్న కోటయ్య, వన్నవరపు కొండలు, కర్లకంటి రాజా, చింటూ, తదితర పాల్గొన్నారు...

# రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్


## -సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగ

## టాప్ 10 ఎంపికలో రామగుండం పోలీస్ కమీషనరేట్ కు మూడవ స్థానం

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ప్రజలకు, బాధితులకు మెరుగైన సేవలను అందించేందుకు తెలంగాణ పోలీస్ శాఖ పోలీస్ శాఖ గురించి, స్టేషన్లలోని సిబ్బంది గురించి ప్రజలేమనుకుంటున్నారు? పోలీస్ స్టేషన్లలో ప్రజలకు సరైన ఆదరణ, సేవలు లభిస్తున్నాయా, ఫిర్యాదుదారులతో సిబ్బంది ఏ విధంగా ప్రవర్తిస్తున్నారు? అనే విషయాలు తెలుసుకోవడం కోసం ఓ క్యూఆర్ కోడ్‌ను రూపొందించారు. %ు=% కోడ్ %�the జఖీజ% ద్వారా పోలీసు సేవలపై ప్రజల నుండి వచ్చిన మొత్తం అభిప్రాయాల ఆధారంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గౌరవ డిజిపి గారి ఆదేశాల మేరకు టాప్ 10 యూనిట్ లను ఎంపిక చేయడం జరిగింది అందులో యూనిట్ ల వారిగా రామగుండం పోలీస్ కమీషనరేట్ మూడవ స్థానం సాధించడం జరిగింది. అదేవిదంగా రాష్ట్ర వ్యాప్తంగా క్యూఆర్ కోడ్ %�డ% సిటీజన్ ఫీడ్ బ్యాక్ ఆధారంగా పోలీస్ స్టేషన్ ల వారిగా టాప్ 10 ఎంపికలో పెద్దపల్లి జోన్ అంతర్గం పోలీస్ స్టేషన్ మూడవ స్థానం సాధించడం జరిగింది. ఇట్టి అవార్డు లను గౌరవ డిజిపి శ్రీ జితేందర్ గారి చేతుల మీదుగా కమీషనరేట్ తరుపున మంచిర్యాల డీసీపీ శ్రీ భాస్కర్ ఐపిఎస్., గారు అంతర్గం ఎస్ఐ వెంకట్ లు అందుకోవడం జరిగింది.సమాజానికి వారు వారి అంకితభావంతో కూడిన అమూల్యమైన సేవ అందిచడం మరియు పోలీసులు ప్రజలకు సేవలను మెరుగుపరచడానికి వీలు కల్పించింది అని రాష్ట్ర వ్యాప్తంగా ఇట్టి గుర్తింపు పొందడానికి ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ పోలీస్ మీకోసమే ఉన్నదనే భరోసా నమ్మకం కల్పిస్తూ విధులు నిర్వహిస్తూన్న పోలీస్ అధికారులను, సిబ్బంది నీ రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా గారు అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

– ఈ క్యూఆర్ కోడ్ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలోనీ అన్ని పోలీస్ స్టేషన్లలో, ఉన్నతాధికారుల కార్యాలయాల వద్ద, సోషల్ మీడియా, పోలీస్ వెబ్‌సైట్లల్లో అందుబాటులో ఉంటుందని క్యూఆర్ కోడ్‌ను ప్రజలు స్కాన్ చేస్తే అందులో పోలీసుల పనితీరు గురించి ప్రశ్నలు ఉంటాయని వాటికి సమాధానాలు టైప్ చేసి పంపాలని లేదా వాయిస్ ద్వారా అయినా సమాధానం పంపవచ్చు అని అదే విధంగా ఎఫ్ఐఆర్ గురించి, ఈ చలాన్ (ట్రాఫిక్ ఉల్లంఘనలు), పాస్‌పోర్టు ధ్రువీకరణ, ఇతర అంశాలపై ప్రజలు ఫిర్యాదు చేయవచ్చని సీపీ గారు తెలిపారు. ప్రస్తుత పోలీస్ సేవలపై ప్రజల అభిప్రాయాలు విశ్లేషించి వాటి ఆధారంగా పోలీస్ సేవల ప్రమాణాలు మెరుగుపర్చుకొని తద్వారా పోలీస్ శాఖపై ప్రజల విశ్వాసాన్ని పెంపొందించడం ముఖ్య ఉద్దేశ్యమని కావున ప్రజలు తమ అభిప్రాయంలను, సలహాలు, సూచనలు తెలపగలరు అని ఈ సందర్భంగా సీపీ గారు సూచించారు.


TELANGANA POLICE
Duty Honour Compassion

Appreciation

C. No. 947/B2/CID-TG/2025 Dated: 21.05.2025

The SHO of Anthargoan Police Station, Ramagundam is hereby awarded this Certificate of Appreciation for the Best Police Station in receiving positive feedback on Police services through the QR code & CFC based citizen feedback system. Your dedicated service to the community has been invaluable, and has enabled the Police to improve Citizen Services.

Smt. Shikha Goel, IPS.,
Director General, CID,
Telangana. Hyderabad.

Dr. Jitender, IPS.,
Director General of Police,
Telangana, Hyderabad.

## ప్రధానోపాధ్యాయుల శిక్షణా శిబిరాన్ని సందర్శించిన జిల్లా విద్యాధికారి





**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరము న్యూస్**

పెద్దపల్లి జిల్లాలోని 14 మండలాల కు చెందిన ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు కే జి బి వి స్పెసల్ ఆఫీసర్స్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ లకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎన్ టి పి సి లో రెండు రోజులుగా పాఠశాల నిర్వహణ మరియు నాయకత్వ లక్షణాలు అనే అంశంపై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాన్ని బుధవారం పెద్దపల్లి జిల్లా విద్యాధికారి డి. మాధవి సందర్శించారు.పాఠశాల నిర్వహణ నైపుణ్యాలు అలవార్చుకోవాలని, ప్రభుత్వ పాఠశాలల బలోపేతం కోసం కృషి చేయాలని,సబ్జెక్టు లో అభ్యసన ఫలితాలు సాధించేలా, విద్యావ్యవస్థలో వస్తున్న సాంకేతిక మార్పులకు అనుగుణంగా భోధన జరిగేలా ప్రధానోపాధ్యాయులకు దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్ జి జయరాజు, రిసోర్స్ పర్సన్ లు ఆగయ్య, రాగమయి, భవాని, పురుషోత్తం,టెక్నికల్ పర్సన్ దినేష్, సి అర్ పి వెంకటేష్, రామ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బొగ్గు గని కార్మికుల పెన్షన్ పెంపునకు కృషి చేయండి

### కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని కలిసి కోరిన ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు.



**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

బొగ్గు రంగంలోని పెన్షనర్లకు పెన్షన్ పెంపుదల కోసం కృషి చేయాలని కేంద్ర బొగ్గు మరియు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి ని, మంగళవారం న్యూఢిల్లీలోని శాస్త్రి భవన్‌లో ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు డాక్టర్ బి.కె శ్రీవాస్తవ్, పి.కె.సింగ్ రాథోడ్ కోరారని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ కన్వీనర్లు దండంరాజు రామచందర్ రావు,ఆళవందార్ వేణు మాధవ్ ఒక సంయుక్త ప్రకటన లో తెలిపారు. బొగ్గు రంగంలో పెన్షనర్ల దుస్థితి మరియు వేగవంతమైన సంస్కరణల ఆవశ్యకత గురించి ఆయనకు వివరించారని, తక్కువ పెన్షన్‌తో బతికే బొగ్గు పెన్షనర్ల బాధలను మంత్రివర్యులకు వివరించడం తో పాటు కోల్ ఇండియా, సింగరేణి బొగ్గు పెన్షనర్లను వేధిస్తున్న సమస్యలను మరియు చాలా కాలం క్రితం పదవీ విరమణ చేసిన వారి దయనీయ స్థితిని పరిష్కరించడానికి బొగ్గు గనుల మంత్రిత్వ శాఖ వెంటనే జోక్యం చేసుకోవాలని అసోసియేషన్ ప్రతినిధులు అభ్యర్థించారని వారు తెలిపారు. ప్రస్తుత పెన్షన్ సరిపోక పెన్షనర్లు ఆకలితో అలమటిస్తున్న పేద పెన్షనర్ల దుస్థితి, పెన్షన్‌ను పెంచడానికి వేగవంతమైన సంస్కరణల కోసం కేంద్ర మంత్రి జోక్యం చేసుకోవాలని కోరారని, ఇందుకు మంత్రివర్యులు సానుకూలంగా స్పందించడం పట్ల హర్షం వ్యక్తపరుస్తున్నామని ఆల్ ఇండియా కోల్ పెన్షనర్స్ అసోసియేషన్ హైదరాబాద్ శాఖ కన్వీనర్లు దండంరాజు రామచందర్ రావు,ఆళవందార్ వేణు మాధవ్ ఒక ప్రకటన లో తెలిపారు.

# ప్రభుత్వ పథకాలు అర్హులకు అందడం లేదు...

## అర్హులకు పథకాలు అందించాలని కోరుతూ.. మండల కాంగ్రెస్ అధ్యక్షుని కి, వినతి పత్రం అందజేసిన.. నారాయణపురం మున్నూరు కాపు సంఘ నాయకులు



**ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21/ తల్లాడ (అక్షరంన్యూస్)**

స్థానిక కాంగ్రెస్ నాయకుల ఒంటెద్దు పోకడలతో పార్టీ కోసం పని చేసిన వారిని పక్కన పెట్టి, పార్టీకి వ్యతిరేకంగా పనిచేసిన వారికి పథకాలు అందజేస్తున్నారని, పార్టీలో పని చేసిన వారిని, గుర్తించి పథకాలు అందజేయాలని వినతిపత్రంలో మున్నూరు కాపు సంఘం నాయకులువిజ్ఞప్తి చేశారు. తల్లాడ మండల పరిధిలోని నారాయణపురం గ్రామస్తులు మంగళవారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు కాపా సుధాకర్ కు వినతి పత్రం సమర్పించారు, సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ పార్టీలు ఎవరు పనిచేశారు, ఎవరు పార్టీకి ద్రోహం చేశారు. అనేది తనకు తెలుసు నాని పార్టీలో పని చేసిన వారికి న్యాయం చేస్తాను, అని హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో కాపు సంఘం నాయకులు, నాయిని నాగేశ్వరరావు, బత్తిని కోటేశ్వరరావు, దేవబత్తిని సీతారాములు, పాశం వాసు, ఎర్రబోలు రమేష్, పవన్, సతీష్ ,సత్యనారాయణ,పాలగాని నాగేష్, తోట విష్ణు, బత్తిని నరసింహారావు, నాయిని కిరణ్ తదితరులు సంఘ నాయకులు పాల్గొన్నారు.



## ఎన్టిపిసి 4 యూనిట్లో ప్రమాదం.. వేడి ఆయిల్ మీద పడి ఇద్దరికీ గాయాలు

**జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 21 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్**

ఎన్ టి పి సి రామగుండం రెండవ దశ 500 మెగావాట్ల నాలుగో యూనిట్ వద్ద బుధవారం ఉదయం జరిగిన ప్రమాదంలో ఇద్దరు కాంట్రాక్ట్ కార్మికులు వేడి నూనె మీద పడి తీవ్ర గాయాల పాలయ్యారు. నాలుగో యూనిట్ వద్ద యధావిధిగా విధులు నిర్వహిస్తున్న సమయంలో వేడి ఆయిల్ పైపు లీకై వారి ముఖాలపై పడింది. దీంతో వారి శరీరం కాలిపోయింది. వెంటనే టౌన్షిప్ లోని ధన్వంతరి ఆసుపత్రికి తరలించారు. ఈ గాయపడిన వారిలో లక్ష్మీపురం చెందిన కొమురయ్య ఎన్టిపిసి అన్నపూర్ణ కాలనీ చెందిన మహమ్మద్ అంకుష్ ఉన్నారు. వీరిలో కొమురయ్యను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనలపై ఎన్టిపిసి అధికారులు దర్యాప్తు ప్రారంభించారు. ఈ కాంట్రాక్ట్ కార్మికులు వర్గీస్ అనే కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నారు. తగిన రక్షణ చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఈ ప్రమాదం జరిగిందని ఎన్టిపిసి కాంట్రాక్ట్ కార్మిక సంఘం నాయకులు ఆరోపిస్తున్నారు. సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.





# కాంగ్రెస్ పాలనలోనే పేదలకు న్యాయం : ఎమ్మెల్యే కాంతారావు

మద్నూర్ /మే 21( అక్షరం న్యూస్ - కామారెడ్డి)
డోంగ్లీ మండలంలోని కుర్లా గ్రామంలో రాచేశ్వర్ ఫంక్షన్ హాల్లో జరిగిన నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశంలో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే గారితో పాటు డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ , కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు సత్య నారాయణ గౌడ్ , వేణు గోపాల్ యాదవ్, జుక్కల్ నియోజక వర్గం ముఖ్య నాయకులు పాల్గొన్నారు..
ముందుగా దివంగత మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ గారి వర్ధంతి సందర్భంగా.. వారి చిత్రపటానికి ఘనంగా నివాళులు అర్పించారు. సమావేశంలో ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాలకు, పేద ప్రజలకు న్యాయం జరిగిందని తెలిపారు. పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉండటం తో పాటు వారి యొక్క జీవన విధానం మార్పు కోసం ఆయా సంక్షేమ పథకాల ద్వారా వారికి లబ్ది చేకూర్చి వారికి అండగా ఉండటం జరుగుతుందని తెలిపారు. రైతులకు ఒకే దపా 2 లక్షల రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వ హయం అప్పటి వై. ఎస్. రాజా శేఖర రెడ్డి, ఇప్పటి ఉన్నటువంటి ప్రజా పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రైతులకు 2 లక్షల రూపాయలు మాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని తెలిపారు. గత కాంగ్రెస్ పార్టీ హయాంలో ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చిన విషయం, ఇప్పుడు ఇస్తున్న ఇందిరమ్మ ఇంటి నిర్మల గురించి పార్టీ కార్యకర్తల ద్వారా గ్రామ గ్రామాన వాడ వాడకు ప్రతి ఇంటికు చేరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకలు ప్రజలకు వివరించాలని కోరారు. జుక్కల్ నియోజకవర్గానికి పదిహేనేళ్లుగా పట్టిన గ్రహణం వీడిందని..అసమర్థ నాయకుడి పాలనలో ప్రజలు అరిగోసలు పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు..పదిహేనేళ్లుగా జుక్కల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే గెలవకపోయినా.. కష్ట కాలంలో కూడా పార్టీ జెండా విడవకుండా, బీఆర్ఎస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలు ఎదుర్కుంటూ ప్రాణాలకు తెగించి పోరాటం చేస్తూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించడమే గాక,రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటులో భాగం అయినందుకు జుక్కల్ నియోజకవర్గ కాంగ్రెస్పార్టీ కార్యకర్తలకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు..
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో ప్రతీ పేద వాడికి సంక్షేమ పథకాలు అందజేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు..తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనతి కాలంలోనే అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని చెప్పారు. అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని ఎవ్వరూ అధైర్య పడొద్దని భరోసా ఇచ్చారు. అదేవిధంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా అర్హులైన నిరుద్యోగ యువకులకు ప్రతీ ఒక్కరికీ ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి పాలనలో సకల జనులకు, సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. అభివృద్ధి వైపు అడుగులు వేస్తున్న ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసుకోవాలని, ప్రతిపక్షాల దుష్ప్రచారాలను, కుట్రలను తిప్పి కొట్టాలని క్యాడర్ కు దిశా నిర్దేశం చేశారు. కాంగ్రెస్ పార్టీ సింద్ధాంతాలకు అనుగుణంగా పనిచేస్తూ, పార్టీ కోసం పనిచేసే కార్యకర్తలకు అన్ని విధాలుగా అండగా ఉంటానని భరోసా కల్పించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే కాంతారావు తో పాటు డీసీసీ అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గ, కాంగ్రెస్ పార్టీ పరిశీలకులు సత్య నారాయణ గౌడ్, వేణు గోపాల్ యాదవ్, నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## రఘునాథపల్లిలోరాజీవ్ గాంధీ వర్ధంతి వేడుకలు



**జనగామ జిల్లా/రఘునాదపల్లి/( అక్షరం న్యూస్ ) మే 21:**
దివంగత మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 34వ వర్షంతి సందర్భంగా మండల కేం ద్రంలో ఆయన చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు బుధవారం పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పాలు, పండ్లు చేశారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యకుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యకుడు కోళ్ల రవిగౌడ్, మాజీ జడ్పిటిసి బొల్లం అజయ్,బోనాసి క్రాంతి కుమార్ ఎం.డి.బాషు మయా మేకల నరేందర్, గాదె మహేందర్ రెడ్డి, నామాల బుచ్చయ్య, కడారి రవి, లోనే శ్రావణ్ కుమార్, కొమురెల్లి,గట్టేశాం, సిద్దేశ్, మధు, , ఇబ్రహీం పాష, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణి



**మద్నూర్ /మే 21 (అక్షరం న్యూస్ - కామారెడ్డి )**
మద్నూర్ మండలం మెనూర్ గ్రామంలో ఇద్దరికీ ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులు పంపిణి చేయడం జరిగిందని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మారేపల్లివార్ గంగారాం తెలిపారు. బుధవారం రోజున మెనూర్ కు చెందిన మిరిగేవార్ నాగమణి కు 60,000 (అరవై వేలు ), సాబ్దే చంద్రకళ కు 34,000 (ముప్పై నాలుగు ) వేల రూపాయల చెక్కులు మాజీ సర్పంచ్ విట్టల్ గురూజీ, జుబ్రే సురేష్ చేతుల ద్వారా వారికి చెక్కులు అందించడం జరిగింది. ముఖ్యమంత్రి చెక్కులు అందుకున్న రెండు కుటుంబ సభ్యులు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులకు, జుక్కల్ ఎమ్మెల్యే కాంతారావు కు ప్రత్యక ధన్యవాదములు తెలిపారు. చెక్కుల పంపిణి కార్యక్రమం లో కామట్ వార్ సాయి బాబా, గ్రామస్థులు పాల్గొన్నారు.

## పండితాపురంలో రాజీవ్ గాంధీ 36వ వర్ధంతి వేడుకలు ..



చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన...
మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్

ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్
భారతరత్న, మాజీ ప్రధాన మంత్రి రాజీవ్ గాంధీ 36 వ వర్ధంతి వేడుకలు కామేపల్లి మండలం పండితా పురం గ్రామం లో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిది గా మాజీ జడ్పీటీసీ, డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ పాల్గొని రాజీవ్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజీవ్ గాంధీ ప్రధానమంత్రిగా పనిచేసిన 1984 నుండి 1989 వరకు దేశంలో అనేక విప్లవాత్మక మైన మార్పులు చేపట్టి సాంకేతిక పరిజ్ఞానమును మన దేశంలో మొట్టమొదటిగా ప్రవేశపెట్టి ప్రపంచం మొత్తం భారతదేశ%శీ% వైపు చూసే విధంగా చేశారని, ఈనాడు మనం చూస్తున్న డిజిటల్ పేమెంటు, ఫోన్ సౌకర్యం, విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం, సాఫ్ట్ వేర్ రంగాన్ని ఈ దేశానికి పరిచయం చేసి కొత్త టెక్నాలజీ తో కొత్త ట్రెండ్ ను సృష్టించిన రాజీవ్ గాంధీ శ్రీలంకలో శాంతి ఏర్పాటు చేయడానికి ఆ దేశానికి సంపూర్ణ మద్దతు పలకడం వలన, అలాంటి ఉన్నత వ్యక్తిత్వాన్ని చూసి ఓర్వలేని శ్రీలంక ఎల్ టి టి ఈ తీవ్రవాదులు తమిళనాడులోని పెరంబుదూరులో జరిగిన కాంగ్రెస్ పార్టీ సభలో 1991 మే 21న మానవ బాంబు ప్రయోగించి అతి దారుణంగా చంపేశారు. రాజీవ్ గాంధీ కుటుంబం ఈ దేశానికి చేసిన సేవలు మరువలేనివని మల్లి బాబు యాదవ్ గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య మేకల మల్లికార్జునరావు మేకల లక్ష్మీనారాయణ, జక్కంపూడి వెంకటేశ్వర్లు,బండి ఎల్లయ్య బండి ఉపేందర్, ధరావత్ లాలు ధరావత్ రవి, బాదావత్ బాబురావు, మేకల సాయి, నాగేంద్రబాబు, రాజేష్ తదితర కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## శాంతియుత ఖమ్మం కోసం సంయమనం పాటిద్దాం..
## బిజెపి శ్రేణులకు పొంగులేటి సూచన..

**జాతీయవాదులపై దాడి బాధాకరం..**
**నిందులపై తగు చర్యలు తీసుకోవాలి..**
**పోలీసు శాఖకు సుధాకర్‌రెడ్డి విన్నపం..**
**తిరంగ్ యాత్ర విజయవంతం పట్ల హర్షం..**
**జిల్లా ప్రజలకు అభినందనలు, ధన్యవాదాలు**

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21( అక్షరంన్యూస్)





ఆపరేషన్ సిందూర్ విజయవంతమైనందుకు దేశవ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలు కులమతాలకతీతంగా సంబురాలు జరుపుకుంటుంటే ఖమ్మంలో అందుకు వ్యతిరేకంగా జాతీయవాదులపై దాడులు జరగడం బాధాకరమని, శాంతియుత ఖమ్మం కోసం జాతీయవాదులు, భారతీయ జనతా పార్టీ శ్రేణులు సంయమనం పాటించాలని ఆ పార్టీ జాతీయ నాయకులు, మాజీ శాసన మండలి సభ్యులు పొంగులేటి సుధాకర్‌రెడ్డి సూచించారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో తిరంగ్ ర్యాలీ విజయవంతం కావడంతో పాటు, జాతీయవాదులకు అన్యమతస్తుల దాడిని గురించి పార్టీ రాష్ట్ర కార్యాలయానికి వివరించేందుకు జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు చెందిన రాష్ట్ర నాయకులు బుధవారం హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా తిరంగ ర్యాలీ జరిగిన తీరు తెన్నులతో పాటు, జరిగిన గొడవకు గల కారణాల గురించి సుధాకర్‌రెడ్డి జిల్లా పార్టీ శ్రేణులను అడిగి తెలుసుకున్నారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న తిరంగ యాత్రకు అన్ని ప్రాంతాల్లో కులమతాలకతీతంగా ప్రజలు నీరజనాలు పడుతున్నారని, అదేమాదిరిగా ఖమ్మంలోనూ జరిగిందని, కానీ ర్యాలీ ముగింపు దశకు చేరిన తర్వాత ఇద్దరు అన్యమతస్తుల మూలంగా గందరగోళం జరిగిందని కోటేశ్వరరావు వివరించారు. అనంతరం ఇరువురు మూలాన వందలాది మంది గుమ్మిగూడి బిజెపి లీగల్ అడ్వయిజర్‌పై దాడికి పాల్పడ్డారని పేర్కొన్నారు. ఈ ఘటనపై విచారణ జరిపి, కారకులైనవారిపై తగు చర్యలు తీసుకునేలా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. అందుకు స్పందించిన సుధాకర్‌రెడ్డి ఇప్పటికే ఈ విషయాన్ని రాష్ట్రస్థాయి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లామని, వారు విచారణ జరుపుతున్నారని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లాలో శాంతియుత వాతావరణం నెలకొనేలా పోలీసుశాఖకు సహకరించాలని, తద్వారా శాంతియుత ఖమ్మంని పునరావృత్తం చేసేందుకు కృషి చేయాలని బిజెపి శ్రేణులకు సుధాకర్‌రెడ్డి సూచించారు. జిల్లాలో సుమారు 3000 మంది తిరంగ యాత్రలో పాల్గొన్నారని, ముఖ్యంగా మాజీ జవాన్లు యాత్రను బలోపేతం చేయడంతో పాటు, దేశ సమగ్రతను, జాతి ఐక్యతను చాటిచెప్పేలా కృషి చేశారని అన్నారు. యాత్రలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలపడంతో పాటు, విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. దాడి ఘటన విషయంలో పోలీసులు త్వరితగతిన విచారణ పూర్తి చేసి నింధితులపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు, సన్నె ఉదయ్ ప్రతాప్, ఈవి.రమేష్, నున్నా రవి కుమార్, సుబ్బారావు, నంబూరి రామలింగేశ్వరరావు, రుద్ర ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## తిరంగా యాత్రలో పాల్గొనండి

**- జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు .**



**సుల్తానాబాద్,(పెద్దపల్లి జిల్లా), మే 21, అక్షరం న్యూస్.**
పహల్గాం మారణ కాండ కు బదులుగా భారత ప్రభుత్వం పాకిస్తాన్ తీవ్రవాదులను మట్టు పెట్టేందుకు మొదలు పెట్టిన ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తయిన సందర్భంగా దేశమంతటా తిరంగా యాత్ర కార్యక్రమం చేపట్టాలని భారత ప్రధాని నరేంద్ర మోడీ నిర్ణయం మేరకు, తెలంగాణ రాష్ట్ర భారతియ జనతా పార్టీ, సూచన మేరకు శుక్రవారం రోజు పెద్దపల్లి జిల్లా కేంద్రంలోనీ శాంతినగర్ ఐ.టి.ఐ గ్రౌండ్లో సాయంత్రం 4 గంటలకు మొదలవుతుందనీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి అశోక్ రావు ఒక ప్రకటనలో తెలిపారు. తిరంగా యాత్ర కార్యక్రమం పార్టీలకు అతీతంగా కొనసాగుతుందనీ,ఈ కార్యక్రమంలో యువత, వ్యాపారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు కార్యక్రమం విజయవంతం అయ్యేలా సమిష్టి బాధ్యత గా కార్యక్రమం గురించి ప్రజలకు తెలియ చేయాలని విజ్ఞప్తి చేశారు.



# భారత విమానయాన రంగం అద్భుతమైన పురోగతి సాధిస్తోంది

పచ్చగా కళకళలాడుతూ, పరిశుభ్రంగా కనిపించడంలో దేశంలోని విమానాశ్రయాలు అంతర్జాతీయ విమానాశ్రయాలతో పోటీ పడుతున్నాయి. ఫలితంగా ఈ ఏడాది ప్రపంచంలోని టాప్ 100 విమానాశ్రయాల జాబితాలో మన దేశంలోని నాలుగు విమానాశ్రయాలకు స్థానం దక్కింది. అంతర్జాతీయ ఎయిర్ ట్రావెల్ రేటింగ్ సంస్థ స్కైట్రాక్స్ ప్రకటించిన ర్యాంకుల ప్రకారం హైదరాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం 56వ స్థానంలో నిలిచింది. పరిశుభ్రత, స్నేహపూర్వకంగా వ్యవహరించే సిబ్బంది, ప్రయాణికుల అనుభూతిపర్వంగా ఈ ర్యాంకు దక్కించుకుంది. దేశంలోనే అత్యంత రద్దీ గల విమానాశ్రయంగా పేరొందిన ఢిల్లీలోని ఇందిరాగాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం ఆధునిక టెర్మినల్స్, కళాకృతుల ప్రదర్శన, సమర్థవంతమైన ఇమ్మిగ్రేషన్, మంచి కనెక్టివిటీతో 32వ స్థానంలో నిలిచింది. బెంగళూరులోని కెంపెగౌడ అంతర్జాతీయ విమానాశ్రయం 48, ముంబైలోని ఛత్రపతి శివాజీ మహారాజ్ అంతర్జాతీయ విమానాశ్రయం 73 స్థానాల్లో నిలిచాయి. ?

టాప్ 100లో స్థానం సంపాదించడమే కాదు.. గత ఏడాదితో పోల్చితే మన విమానాశ్రయాలు ర్యాంకింగ్‌ను కూడా గణనీయంగా పెంచు కు న్నాయి. ఢిల్లీ విమానాశ్రయం గత ఏడాది 36వ స్థానంలో ఉండగా ఈ ఏడాది 32వ స్థానానికి ఎగబాకింది. అలాగే హైదరాబాద్ విమానాశ్రయం ర్యాంకింగ్ గత ఏడాదితో పోల్చితే 59వ స్థానం నుంచి 56వ స్థానానికి ఎదిగింది. అయితే ప్రపంచ టాప్ 20 విమానాశ్రయాల్లో మాత్రం మన దేశానికి చెందిన ఏ విమానాశ్రయానికి స్థానం దక్కలేదు. ఇదిలా ఉండగా ప్రపంచంలోనే అత్యుత్తమమైన విమానాశ్రయంగా సింగపూర్‌కి చెందిన చాంగి ఎయిర్‌పోర్ట్ నిలిచింది. విలాసవంతంగా కనిపిస్తూ సౌకర్యం, వినోదంలో కూడా తిరుగులేనిదిగా పేరొందిన ఈ విమానాశ్రయానికి ఈ స్థానం దక్కడం ఇది 13వ సారి.

# శుక్రవారం భారీ లాభాలతో ముగిసిన మార్కెట్లు

దేశీయ స్టాక్‌మార్కెట్లు వారాంతాన్ని(శుక్రవారం) భారీ లాభాలతో ముగించాయి. ఈ ఉదయం గ్యాప్ అప్ ఓపెన్ అయిన మార్కెట్లు మార్నింగ్ సెషన్ అంతా లాభాల బాటలోనే పయనించాయి. మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో కొంతమేర తగ్గినప్పటికీ మళ్లీ పుంజుకుని భారీ లాభాలతో మార్కెట్లు ముగిశాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చైనా మినహా చాలా దేశాలపై వాణిజ్య సుంకాలకు 90 రోజుల విరామం ప్రకటించిన తరువాత మిశ్రమ ఆసియా ధోరణుల మధ్య భారత ఈక్విటీ మార్కెట్లు భారీ ర్యాలీని చవి చూడటం విశేషం. ఇక, బీఎస్‌ఈ సెన్సెక్స్1310.11 పాయింట్లు (1.77 శాతం) లాభపడి 75,157.26 వద్ద స్థిరపడగా, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 429.40 పాయింట్లు లేదా 1.92 శాతం పెరిగి 22,828.55 వద్ద ముగిసింది. నిఫ్టీ 50 షేర్లలో 47 షేర్లు లాభాల్లో ముగియటం నేటి ట్రేడింగ్ లో విశేషం. టాటా స్టీల్ 4.84 శాతం, జేఎస్‌డబ్ల్యూ స్టీల్ 4.81 శాతం, కోల్ ఇండియా 4.51 శాతం, జియో ఫైనాన్షియల్ సర్వీసెస్ 4.43 శాతం లాభాలతో టాప్ గెయినర్లుగా ఇవాళ నిలిచాయి. ఇక, బీఎస్‌ఈ మిడ్ క్యాప్ 1.84 శాతం, స్మాల్ క్యాప్ 3.04 శాతం పెరిగాయి.



# బిజినెస్

## ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి పసడి ధరలు..



ప్రపంచ వాణిజ్య ఉద్రిక్తతలు పెరుగుతున్న నేపథ్యంలో దేశీయ బులియన్ మార్కెట్‌లో బంగారం ధరలు మరోసారి పుంజుకున్నాయి. ఈ క్రమంలో మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో ఈ రోజు (ఏప్రిల్ 11) బంగారం ధరలు గణనీయంగా పెరిగాయి. ఆ వివరాలేంటో ఇక్కడ చూద్దాం.దేశీయ బులియన్ మార్కెట్లో బంగారం ధరలు ఈరోజు (ఏప్రిల్ 11న) కూడా పుంజుకున్నాయి. పెరుగుతున్న ప్రపంచ వాణిజ్య యుద్ధ ఉద్రిక్తతల మధ్య కొనుగోళ్లు భారీగా పెరిగాయి. మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజ్‌లో జూన్ 5న జరిగిన బంగారం ఇండెక్స్ ఈరోజు 10 గ్రాములకు రూ.92,463 వద్ద ప్రారంభమైంది. ఇది మునుపటి ముగింపు రూ.92,033 నుంచి రూ.430 పెరిగింది. చివరికి ఇది 977 లేదా 1.06 శాతం లాభంతో రూ.93,010 వద్ద ట్రేడవుతోంది. ఆ క్రమంలోనే ఇది రూ.93,736 వద్ద ఆల్ టైమ్ గరిష్ట స్థాయిని చేరుకుంది.

గత ముగింపు కంటే.. అదేవిధంగా మే 5, 2025న వెండి ఫ్యూచర్స్ కూడా ఈరోజు లాభల్లో కొనసాగింది. %వీజశ%లో ఈ ఒప్పందం కిలోకు రూ.92,000 వద్ద మొదలై, ఇది గత ముగింపు రూ.91,595 నుంచి రూ.405 లాభపడింది. ఇది మునుపటి ముగింపు కంటే రూ. 703 లేదా 0.77 శాతం లాభం పొందడం విశేషం. ఈ క్రమంలో ఇది రూ. 92,000 కనిష్ట స్థాయిని, రూ. 92,588 గరిష్ట స్థాయిని తాకింది.అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధర..మరోవైపు అంతర్జాతీయ మార్కెట్లో %జూవీజుశ% బంగారం ధర ట్రాయ్ ఔన్సుకు దాదాపు %వి%3,2-7.2 వద్ద ట్రేడవుతోంది. బంగారం ఫ్యూచర్లు ఔన్సుకు 3,200 మార్కును దాటడం ఇదే మొదటిసారి కావడం విశేషం. ఉదయం 10:45 గంటలకు స్పాట్ గోల్డ్ ధర ఔన్సుకు దాదాపు 3,195.83గా ఉంది.

ఈ క్రమంలో దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం, వెండి ధరలను ఇక్కడ చూద్దాం.

ఢిల్లీలో 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,550కు చేరుకోగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,600గా ఉంది.ఇక ముంబైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.హైదరాబాద్, విజయవాడలో కూడా 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 స్థాయిలో ఉండగా, 22 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 87,450గా కలదు.కోల్‌కతాలో ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 95,400 ఉండగా, 22 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ. 87,450 వద్ద ఉంది.చెన్నైలో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాములకు రూ. 95,400 వద్ద ఉండగా, 22 క్యారెట్ల బంగారం రేటు 10 గ్రాములకు రూ. 87,450 వద్ద ఉంది

వెండి ధరలు,..దేశ రాజధాని ఢిల్లీలో కిలో వెండి ధర రూ. 97,100గా ఉంది.ముంబైలో ఈ విలువైన లోహాన్ని కొనడానికి వినియోగదారులు ఈరోజు కిలోకు రూ. 97,100 చెల్లించాల్సి ఉంటుందికోల్‌కతాలో కిలో వెండి ధర రూ. 98,000, చెన్నైలో ఈ విలువైన లోహం ధర కిలోకు రూ. 1,08,000 స్థాయిలో ఉంది.హైదరాబాద్, విజయవాడలో కూడా కేజీ వెండి ధర రూ. 1,08,000గా ఉంది.

# ఆరోగ్యం- మహాభాగ్యం

## మ్యాంగో జ్యూస్ తాగుతున్నారా..

### ఈ 7 సమస్యల్లో ఏ ఒక్కటి ఉన్నా ప్రమాదమే..



మామిడి పండు చాలామందికి ఫేవరెట్ ఫ్రూట్. అందుకే ఎండల బాధ తట్టుకోలేమని తెలిసీ వేసవి ఎప్పుడెప్పుడొస్తుందా అని ఆశగా ఎదురుచూస్తారు. కానీ, ఈ 7 సమస్యలు ఉన్నవారు పొరపాటున కూడా మ్యాంగో జ్యూస్ తాగకూడదు. ఏం కాదని తాగితే జరిగేది ఇదే.

పండ్లలో రారాజు మామిడి అంటే చాలా మందికి ఇష్టం. వేసవిలో వచ్చే ఈ జ్యుసి తీపి పండు కోసం ప్రజలు ఏడాది పొడవునా ఆసక్తిగా ఎదురు చూస్తారు. మామిడి పండ్లు రుచిలో కొన్ని తియ్యగా, కొన్ని పుల్లగా ఉన్నా దీంతో జ్యూస్ చేస్తే మాత్రం అద్భుతంగా ఉంటుంది. ఈ పండ్లను విడిగా ఎక్కువగా తింటే వేడి చేస్తుందనో.. కూల్ కూల్ గా మామిడి పండ్ల రుచిని ఆస్వాదించాలనే కోరిక వల్లో మామిడి పన్నా, మామిడి షేక్ మొదలైన ఐటెమ్స్ చేసుకుంటారు. వాస్తవానికి మ్యాంగో రుచిలోనే కాదు. పోషకాల్లోనూ రారాజే. ఇందులోని పోషకాలు ఎండకాలంలో శరీరాన్ని చల్లబర్చి హైడ్రేటెడ్‌గా ఉంచుతాయి. ఎంతో రుచిగా ఉండే ఈ పండును జ్యూస్ చేసుకుని వీరు తాగితే మాత్రం ఆరోగ్య ప్రయోజనాలు దక్కడానికి బదులు హాని మాత్రమే కలుగుతుంది. పొరపాటున కూడా మ్యాంగో షేక్ తాగకూడని ఆ 7 మంది ఎవరో తెలుసుకుందాం.

దయాబెటిస్..మామిడికాయ షేక్‌లోని సహజ చక్కెర (ఫ్రక్టోజ్), కు తోడుగా తియ్యదనం కోసం వాడే చక్కెర కంటెంట్ కుడా ఉంటుంది. అందువల్ల రక్తంలో చక్కెర స్థాయిలను అమాంతం పెరుగుతాయి. అందుకే డయాబెటిస్ ఉన్న రోగులు మామిడి పళ్ల రసం తీసుకునే ముందు వైద్యుడిని సంప్రదించాలి.

అలెర్జీలు..కొంతమందికి మామిడి పండ్లు లేదా పాల ఉత్పత్తులు (పాలు, క్రీమ్) అలెర్జీ కావచ్చు. అటువంటి పరిస్థితిలో మామిడి జ్యూస్ తాగిన తర్వాత చర్మంపై దద్దుర్లు, దురద, వాపు లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి సమస్యలను ఎదుర్కొంటారు.

ఊబకాయం..

మ్యాంగో షేక్‌లో చక్కెర, క్రీమ్ లేదా ఐస్ క్రీం జోడించడం వల్ల కేలరీల సంఖ్య పెరుగుతుంది. ఇది ఊబకాయం పెరగడానికి కారణమవుతుంది. బరువు తగ్గడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తులు దీనిని పరిమిత పరిమాణంలోనే తీసుకోవాలి.

జీర్ణ సమస్యలు..మామిడి పళ్ల రసంలో ఉండే ఫైబర్, పాల కంటెంట్ కొంతమందికి జీర్ణ సమస్యలను కలిగిస్తుంది. ముఖ్యంగా సున్నితమైన కడుపు ఉన్నవారిలో ఈ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. జీర్ణక్రియ సరిగా లేని వారు గ్యాస్, ఉబ్బరం లేదా విరేచనాలతో బాధపడవచ్చు.

కిడ్నీ రోగులు..మామిడిలో ఉండే అదనపు పొటాషియం అప్పటికే మూత్రపిండాల వ్యాధితో బాధపడున్న వారి సమస్యలను మరింత పెంచుతుంది. కిడ్నీ వ్యాధిగ్రస్తుల రక్తంలో పొటాషియం స్థాయి చాలా ఎక్కువగా ఉంటే (హైపర్‌కలేమియా), కండరాల బలహీనత, హృదయ స్పందన రేటులో అసమానత ఏర్పడుతుంది. ఇతర తీవ్రమైన సమస్యలు రావచ్చు.

దంత సమస్యలు..మామిడి జ్యూస్‌లో చక్కెరతో పాటు ఆమ్ల స్వభావం ఎక్కువే. ఇది ఎక్కువగా తాగితే దంతాల ఎనామిల్‌ను దెబ్బతీస్తుంది. ఇది తాగాక నోటిలోని బ్యాక్టీరియా పంటి ఎనామిల్‌ను బలహీనపరిచే ఆమ్లాలను ఉత్పత్తి చేయడే కారణం. అఇక అప్పటికే కావిటీస్ లేదా సున్నితమైన దంతాలతో బాధపడుతున్న వ్యక్తులలో సర్వసాధారణం.

దగ్గు.. మామిడి జ్యూస్ తయారు చేయడానికి చల్లటి నీరు, ఐస్ ఉపయోగిస్తారు. అందువల్ల దగ్గు, జలుబు లేదా గొంతు నొప్పి సమస్యను పెరగవచ్చు. అందుకే మ్యాంగో షేక్ తాగే ముందు వైద్యుడిని లేదా పోషకాహార నిపుణుడిని సంప్రదించండి.

## షుగర్ కంట్రోల్ కోసం.. రాందేవ్ బాబా చెప్పిన 5 చిట్కాలు..



ఈ రోజుల్లో పిల్లలు, పెద్దలు అనే తేడా లేకుండా అన్ని వయసుల వారిని భయపెడుతున్న అతి పెద్ద సమస్య డయాబెటిస్. మారుతున్న ఆహారపు అలవాట్లు, ఒత్తిడి, అసహజ జీవనశైలి కారణంగా నేటి యువతలో ఈ వ్యాధి వచ్చే ప్రమాదం పెరిగింది. తొలినాళ్లలో సాధారణ సమస్యగా కనిపించినా తగినంత శ్రద్ధ తీసుకోకపోతే ప్రాణాంతకం కావచ్చు. ప్రతిరోజూ రక్తంలో చక్కెర స్థాయిని అదుపులో పెట్టుకునేందుకు చర్యలు తీసుకుంటూనే ఉండాలి. సరైన సమయంలో నియంత్రించకపోతే మూత్రపిండాలు, గుండె, రక్తపోటు లేదా కంటి చూపు ఇలా శరీరంలోని ఎన్నో ప్రధాన అవయవాలను షుగర్ తినేస్తుంది. ఈ సమస్యను దాని మూలాల నుంచి నిర్మూలించడానికి, దీర్ఘకాలికంగా షుగర్ లెవల్స్ అదుపులో పెట్టుకునేందుకు స్వామి రామ్‌దేవ్ బాబా కొన్ని సహజ టిప్స్ చెప్పారు. ఆయన సూచించిన ఈ కింది 5 చిట్కాలు అనుసరించి ఆరోగ్యంగా ఉండండి.

1) మజ్జిగతో కలబంద

కలబందను మజ్జిగతో కలిపి తినడం ద్వారా కూడా రక్తంలో చక్కెర స్థాయిని సాధారణీకరించవచ్చు. ముందుగా కలబంద నుంచి తాజా ముక్కలను కోయండి. తర్వాత దాని గుజ్జును మజ్జిగలో కలిపి త్రాగాలి.

2) త్రిఫల పొడి

త్రిఫల పొడి అనేక సమస్యలను ఎదుర్కోవడంలో సహాయపడుతుంది. ఇది మలబద్ధకం నుంచి ఉపశమనం పొందటానికి, పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి కూడా మంచిది. త్రిఫల పొడి రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడంలో కూడా చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

3) యోగా

మధుమేహం నుంచి బయటపడేందుకు స్వామి రామ్‌దేవ్ ప్రతిరోజూ కపాలభాతి, అనులోమ్-విలోమ్, భస్త్రిక, భ్రమరి, ఉద్గీత్, ఉజ్జయి ప్రాణాయామం చేయాలని సూచించారు. ఈ యోగాసనాలు రక్తంలో చక్కెర స్థాయిలను అదుపులో ఉంచడానికి పనికొస్తాయి.


4) వీటిని తేనెతో కలిపి తాగాలి

శరీరంలో పెరిగిన చక్కెర స్థాయిని నియంత్రించడానికి ఉల్లిపాయ రసం, నిమ్మరసం, అల్లం రసం, వెల్లుల్లి రసం ఒక్కొక్క చెంచా తీసుకుని బాగా ఉడికించి చిక్కగా చేసుకోవాలి. తరువాత అందులో సమాన పరిమాణంలో తేనె కలిపి పక్కన పెట్టుకోండి. రోజూ ఒక చెంచా తాగుతూ ఉండండి. ఇది దయాబెటిస్‌తో పాటు కొలెస్ట్రాల్‌ను నియంత్రించడంలో కూడా సహాయపడుతుంది.

5) ఈ రసం ప్రయోజనకరంగా ఉంటుంది

మధుమేహాన్ని ఎదుర్కోవడానికి స్వామి రామ్‌దేవ్ వివిధ నివారణలను తెలిపారు. ఒక కాకరకాయ, ఒక దోసకాయ, ఒక టమోటాతో పాటు 10-12 సతత హరిత పువ్వులు, కొంత కలబంద, అశ్వగంధ, తులసి, ఉసిరి, తిప్పతీగ కలిపి రసం తయారు చేసుకోవాలి. ఈ ద్రావణాన్ని రోజూ పరగడుపునే ఖాళీ కడుపుతో తాగాలి. ఒకవేళ మీకు అన్ని పదార్థాలు అందుబాటులో లేకపోతే దోసకాయ, కాకరకాయ, టమోటాలతో కూడా రసం తయారు చేసుకోవచ్చు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపీ పీ దొడ్డ శ్రీనివాసరావు ....



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ తల్లాడ /మే 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం అన్నారుగూడెం గ్రామానికి చెందిన గాడికొయ్య వెంకటేశ్వర్లు - మంగమ్మ దంపతుల కుమారుడు చిరంజీవి గాడి కొయ్య నరేంద్ర వివాహం అల్లూరు సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం, గుండాల కాలనీ గ్రామ వాస్తవ్యులు జెట్టి వీర రాఘవులు - సైదా దంపతుల జేష్ట పుత్రిక చిరంజీవి నందినితో వివాహం బుధవారం స్థానిక శ్రీ మహాలక్ష్మి కళ్యాణ మండపం నందు వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు హాజరై నూతన వధూవరులను అక్షింతలు వేసి దీవించారు నిండు నూరేళ్ళ ఆయురారోగ్యాలతో జీవించాలని,ఉన్నతమైన స్థితిని కలిగి ఉండాలని ఈ సందర్భంగా ఆయన ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు మారెళ్ళ దేవేందర్, నాయకులు తుమ్మలపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు..

## ఖమ్మం జిల్లా కోర్టు నందు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ ని కలిసిన కలెక్టర్..



ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)

బుధవారం ఖమ్మం జిల్లా కోర్టు నందు జిల్లాప్రధాన న్యాయమూర్తి జి. రాజగోపాల్ ని, కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మర్యాదపూర్వకంగా కలిసి పలు న్యాయ సంబంధిత విషయాలపై చర్చించారు.

## కొత్తూరు చిట్టెమ్మ కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: పట్టణం లో ఇటీవల మరణించిన కొత్తూరు చిట్టెమ్మ కి ఘన నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ ఐడిసీ చైర్మెన్ మువ్వా విజయబాబు పరామర్శించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు.

## అభిమాని ఆటో ను ప్రారంభించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 21( అక్షరంన్యూస్)

సత్తుపల్లి: మువ్వా విజయబాబు క్యాంప్ ఆఫీస్( వాటర్ ప్లాంట్) నందు కల్లూరు మండలం, చెన్నూరు గ్రామానికి చెందిన వారి అభిమాని అయిన షేక్.ముజీమ్ పాషా (సోనీ) కోరిక మేరకు ఆటోను టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు ప్రారంభించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# బిల్లుపాడు గ్రామాలో చేపట్టిన మా ఇంటి మణి దీపం...









ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే/ 24 (అక్షరంన్యూస్)

జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మా ఇంటి మణి దీపం కార్యక్రమం లో భాగంగా ఈ రోజు తల్లాడ మండలం బిల్లుపాడు పంచాయతీ, బంజరాయి అంగన్వాడీ కేంద్రం పరిధిలో తుమ్మ సునీత భర్త సైదులు రెండవ సంతానం గా ఆడ బిడ్డ కు జన్మనిచ్చిన సందర్భంగా మండల ప్రత్యేక అధికారి శివప్రసాద్ వారికి స్వీట్స్, పండ్లు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేసి శాలువా తో సత్కరించారు.ఆడ పిల్లల్ని బాగా చదివించి అన్నిరంగాలలో ముందుండే లాగా ప్రోత్సహించాలని చెప్పారు. ఎంపీడీఓ సురేష్ బాబు గారు మాట్లాడుతూ ఆడపిల్లలకు మంచి విద్యే మంచి భవిష్యత్ అన్నారు ఏసీడీపీఓ నవ్య మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆడ పిల్ల మహాలక్ష్మి అన్ నీష్మ మాట్లాడుతూ ఆడ పిల్లలు, మహిళ లు తమ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని రక్త హీనత రాకుండా కాపాడు కోవాలని గ్రామస్తులకు తలియజేసారు. ఈ కార్యక్రమం లో ఐ సిడిఎ సూపెర్వైజర్లు రోజా, రత్నకుమారి, సత్యవతి,అంగన్వాడీ టీచర్స్ భవాని, మాధవి, సంతోషం,పంచాయతీ సెక్రటరీసాయి కుమార్, సిహెచ్ జాన్సీ లక్ష్మి, ఏఎన్ ఎం శ్రావణి, ఆశా కార్యకర్త మేరీ మరియు గ్రామస్తులు పాల్గొని పాపను దీవించి తల్లీ దండ్రులకు శుభాకాంక్షలు అందించారు.

# భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం...







- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామంలో పైలెట్ భూ సర్వే ప్రక్రియను పరిశీలించిన జిల్లా కలెక్టర్..

ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)

భూ సర్వే ద్వారా సమగ్ర భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.బుధవారం ఎర్రుపాలెం మండలం మొలుగుమాడు గ్రామాన్ని భూసర్వే పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, భూ సర్వే ప్రక్రియపై అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ,లి బోనకల్, నేలకొండపల్లి మండలాల్లో భూ భారతి చట్టం - 2025 ను పైలెట్ ప్రాజెక్టు క్రింద ఎంపిక కాగా, రెండు మండలాల్లోని అన్ని గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు చేపట్టి, భూ సమస్యలపై దరఖాస్తులు స్వీకరించామన్నారు. భూ సమస్యల్లో సర్వే, యాజమాన్యం, వివాదాల పరిష్కారం ఉంటాయని అన్నారు.గతంలో 1930 సంవత్సరంలో భూ సర్వే జరిగిందని, నేడు అదే భూమిపై వంద మంది యాజమాన్యం వారసత్వంగా ఉండే అవకాశం కూడా ఉందని అన్నారు. భూ భారతి చట్టం ప్రకారం భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ లో తప్పనిసరిగా సర్వే చేసి మ్యాప్ జత చేయాల్సి ఉంటుందని, దీని కోసం లైసెన్స్ సర్వేయర్లను ఎంపిక చేసి వారికి ప్రభుత్వం చే శిక్షణ అందించి అందుబాటులో పెడుతుందని కలెక్టర్ తెలిపారు.సాదా బైనామా ద్వారా కొనుగోలు జరిగిన లావాదేవీలు మన ఖమ్మం జిల్లాలో దాదాపు 90 వేల వరకు ఉన్నాయని, ధరణిలో వీటి పరిష్కారానికి ఆస్కారం లేదని, నేడు భూ భారతి చట్టంలో ప్రభుత్వం ఒక మార్గం చూపించిందని, క్షేత్రస్థాయిలో ఎవరు కబ్జాలో ఉన్నారో పరిశీలించి ఆ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు.వారసత్వంగా భూముల యాజమాన్య హక్కుల మార్పు సమయంలో కూడా మమ్మల్ని పిలవలేదు అని గతంలో ఫిర్యాదులు ఉండేవని, నేడు ఆ సమస్య పరిష్కారం కోసం తహసిల్దార్ కుటుంబ సభ్యులను పిలిచి వారి సమక్షంలో ఆర్డర్ పాస్ చేయడం జరుగుతుందని, ఇది నచ్చక పోతే ఆర్డిఓ నుంచి సిసిఎల్ఏ వరకు అంచెలంచెలుగా రెవెన్యూ కోర్టుల్లో అప్పీల్ చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.

భూ హక్కుల యాజమాన్య ఆర్డర్ లను తహసిల్దార్ 30 రోజుల్లోగా విచారణ చేసి జారీ చేయాలని లేని పక్షంలో ఆటోమేటిక్ గా దరఖాస్తు ప్రకారం ఆర్డర్ పాస్ అవుతుందని అన్నారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర వ్యాప్తంగా పైలెట్ ప్రాజెక్టు క్రింద ఐదు గ్రామాలలో భూ సర్వే ప్రభుత్వం చేపడుతుందని, నేడు వ్యవసాయ భూములను మాత్రమే సర్వే చేస్తున్నామని, గ్రామ కంఠం, ఇండ్లను సర్వే చేయడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. అధునాతన సాంకేతికతను వినియోగించి జిపిఎస్ యంత్రాల ద్వారా సర్వే పూర్తి చేసి వివరాలను గ్రామంలో వారం రోజుల పాటు ప్రదర్శిస్తామని అన్నారు. ప్రజల నుంచి అభ్యంతరాలను తీసుకుని వాటిని పరిష్కరించిన తర్వాత శాశ్వత గ్రామ భూ రికార్డు తయారు అవుతుందని అన్నారు. గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లు, భూమి నంతటిని సర్వే చేపట్టి, భూముల లెక్క తేల్చనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఏడి సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాసులు, ఎర్రుపాలెం మండల తహసీల్దార్ ఉషా శారద, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నగరాన్ని పరిశుభ్రంగా ఉంచాలి..









- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.
- ప్రైవేట్ ఖాళీ స్థలాల్లో చెత్త పేరుకొనిపోకుండా చర్యలు తీసుకోవాలి...
- ఖమ్మం నగరంలోని 57వ డివిజన్ పరిస్థితి, పలు ప్రాంతాలలో డ్రైనేజి వ్యవస్థను పరిశీలించిన జిల్లా కలెక్టర్

ఖమ్మం /స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)

ఖమ్మం నగరాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్, 57వ డివిజన్ లో పర్యటించారు. స్థానిక కార్పొరేటర్ రఫిదా బేగం ముస్తఫా, అధికారులతో కలిసి రమణగుట్ట, వికలాంగుల కాలనీ, జగ్జీవన్ రాం కాలనీలోని పలు ప్రాంతంలో పర్యటించి పారిశుద్ధ్య నిర్వహణ తీరును పరిశీలించారు. కలెక్టర్ కాలినడకన నడిచి ఆ ప్రాంతాలలో శానిటేషన్, త్రాగునీరు, విద్యుత్ స్తంబాలు, సైడ్ కాలువలు, డ్రైనేజి, రోడ్లు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ఓపెన్ ల్యాండ్ లను పరిశీలించి చెత్త పేరుకొని పోకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఖాళీ ప్రాంతాలలో నిలిచిన మురుగు నీటి పరిస్థితులను చూసి ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తక్షణమే శుభ్రత చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థతో బురదకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని కలెక్టర్ తెలిపారు.వికలాంగుల కాలనీలో శిధిలావస్థలో ఉన్న పాఠశాలను తొలగించి కొత్త భవన నిర్మాణానికి ప్రతిపాదనలను సమర్పించాలని విద్యాశాఖ అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. స్థానిక పిల్లలకు విద్యా బోధనకు తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి ఎస్. సత్యనారాయణ, ఖమ్మం అర్బన్ మండల తహసీల్దార్ సైదులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆళ్ల మురహరి రావు కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు





ఖమ్మం/స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: మండలంలోని సదాశివునిపాలెం గ్రామానికి చెందిన ఆళ్ల మురహరి రావు మృతి చెందగా వారి పార్థివ దేహానికి ఘన నివాళులు ఆర్పించి, కుటుంబ సభ్యులను టీజీ ఐడిసి చైర్మన్ మువ్వా విజయబాబుపరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా గారి అభిమానులు పాల్గొన్నారు.

# బహిర్గతం చేయరాని విషయాలపై వ్యాఖ్యలా?





న్యూఢిల్లీ,మే21అక్షరం న్యూస్

దేశ సార్వభౌమాధికార విషయంలో ఏ పార్టీ అయినా ఒక్కటిగా ఉండాల్సిందే. అంతర్జాతీయ విషయాల్లో ఏకము ఖంగా సాగాలి. ఇటీవలి పాక్‌తో కాల్పుల ఘటనకు సంబ ంధించి అందరూ ఒక్కతాటిపైనే ఉన్నట్లు కనిపించినా మెల్లగా స్వరం మారుస్తున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ తీరు అనుమానాస్పదంగా ఉంది.

కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీల వ్యాఖ్యలు రక్షణ దళాల సమర్థతను శంకించేలా ఉన్నాయి. నిజానికి పహల్గామ్ దాడి తరవాత కూడా పిచ్చికూతలు కూసిన వారి వ్యాఖ్యలను పాకిస్థాన్ రికార్డు చేసి, వాటిని ప్రపంచ దేశాల ముందుంచింది. పహల్గామ్ దాడి విషయంలో హిందువువేనా అని నిర్ధారించుకుని కాల్పులు జరిపారు. దీనిపై కొందరు నేతలు అవాకులు చవాకులు పేలారు. అదంతా ఉత్తిదేనని, అలాంటిదేమీ జరగేలదని కొందరు అన్నారు. ఇప్పుడేమో ఖర్గే, అసలది యుద్ధమే కాదు..చిన్న యుద్ధమే అంటూ దీరాలు తీస్తున్నారు. రాహుల్ మాత్రం మనవి ఎన్ని విమానాలు కూలాయని ఆరా తీస్తున్నారు. ఇవన్నీ ప్రభుత్వానికి సంబంధించిన వ్యవహారాలు. అనుమానాలు ఉంటే రక్షణశాఖ అధికారులను కలిసి తెలుసుకోవచ్చు. అలాగే తెలుసుకున్న సమాచారాన్ని గుట్టు చప్పుడు కాకుండా కాపాడుకోవాలి. తాజాగా జరిగిన భారత్‌–పాకిస్తాన్ ఘర్షణలతో అర్ధాంతరంగా రెండు దేశాలు కాల్పుల విరమణకు ఒప్పుకోవడం వెనక కారణాలు చెప్పాలని కూడా కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. కాంగ్రెస్ తదితర పార్టీల తీరు కేవలం పాక్‌కు మాత్రమే అనుకులంగా ఉంటుందని అర్థం చేసుకోవాలి. ఇది చిన్నపాటి యుద్ధమేనని, కాల్పులు ఎందుకు ఇరమించారని నిలదీస్తున్నారు. మనవి ఎన్ని విమానాలు కూలాయని రాహుల్ అంటున్నారు. శశిథరూర్‌ను విదేశీశాకు వెళ్లే బృందదంలో ఎంపిక చేస్తే తట్టుకోవడం లేదు. గతంలో ఐక్యరాజ్యసమితిలో పనిచేసిన అనుభవం థరూర్‌కు ఉంది. ఇకపోతే అమెరికా తీరు కూడా అనుమానాస్పదంగా ఉంది. పాక్, భారత్ ఘర్షణలతో తమకు సంబంధం లేదని స్పష్టం చేస్తూ వచ్చిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ అకస్మాత్తుగా తామే రెండు దేశాలను ఒప్పించి, కాల్పుల విరమణకు దోహదం చేశామని చెప్పుకోవడం ..తరవాత నా ప్రమేయం లేదనడం వంటివన్నీ చూస్తున్నాం. అయితే ఇందులో అమెరికా ప్రమేయం లేదని భారత్ పదేపదే స్పష్టం చేస్తూ రావడం గమనిస్తే తెరవెనుక చీకటి రహస్యాలు దాగి ఉన్నాయనే అనుమానాలు కలుగుతున్నాయి.

## శివా లక్ష్మితాయారమ్మ కి ఘన నివాళులు అర్పించిన టిజీ ఐడిసీ చైర్మన్ మువ్వా విజయబాబు



ఖమ్మం/ స్టాఫ్ రిపోర్టర్ మే 21 (అక్షరంన్యూస్)

సత్తుపల్లి: బేతుపల్లి గ్రామంలో మండల పార్టీ టౌన్ ప్రెసిడెంట్ శివ వేణు మాతృమూర్తి శివా లక్ష్మితాయారమ్మ ఇటీవల మృతి చెందగా వారి చిత్రపటానికి ఘన నివాళులు ఆర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన టిజీ చైర్మన్ మువ్వా విజయబాబు . ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి, మువ్వా అభిమానులు పాల్గొన్నారు..

## హెూటల్స్ లో పరిశుభ్రత పాటించకపోతే జరిమానా తప్పదు

- నిల్వ చేసిన టిఫిన్ సెంటర్ కి 5000 వేల రూపాయల జరిమానా
- పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్



పెద్దపల్లి టౌన్ మే 21 అక్షరం న్యూస్

పెద్దపల్లి పట్టణంలోని కమాన్ చౌరస్తా వద్ద గల టిఫిన్ సెంటర్ వారు పరిశుభ్రత పాటించనందున యజమానికి మున్సిపల్ సిబ్బంది బుధవారం రోజున 5,000 రూపాయల జరిమాన విధించారు అనంతరం మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్ మాట్లాడుతూ టిఫిన్ సెంటర్ నిర్వాహకులు నిల్వ ఉంచిన ఆహార పదార్థాలు గాని నాణ్యమైన ఆహారాన్ని విక్రయించనట్లయితే జరిమానాలు విధించడం జరుగుతుంది అని అన్నారు హెూటల్ యజమానులు కిచెన్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మున్సిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో ప్రతిరోజు తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని అన్నారు ఈకార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు ప్రదీప్ శ్రీనివాస్ కుమార్ సుధీర్ సానిటరీ ఇన్స్పెక్టర్ రామ్మోహన్ రెడ్డి మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఎంపీ పట్ల వివక్ష చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి



పెద్దపల్లి టౌన్ మే 21 అక్షరం న్యూస్

పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ పట్ల గత ఏడాదిగా దళితుడని వివక్ష చూపుతున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని పెద్దపల్లి జిల్లా దళిత సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం పెద్దపల్లి డిసిపి కరుణాకర్ ను కలిసి ఫిర్యాదు చేశారు అలాగే పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని బస్టాండ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత సామాజిక వర్గం నుంచి ఎంపీగా గెలిచిన గడ్డం వంశీకృష్ణ పట్ల మొదటి నుంచి ప్రోటోకాల్ పాటించకుండా ఎంపీకి ఎలాంటి అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించకుండా వివక్ష చూపుతున్నారన్నారని మండిపడ్డారు. ఇటీవల జరుగుతున్న కాళేశ్వరం సరస్వతీ పుష్కరాల నేపథ్యంలో ఎంపీ వంశీకృష్ణకు ఆహ్వానం లేకపోగా దేవాదాయ శాఖ ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలలో ఎంపీ ఫోటో లేకపోవడం దళితులను కలచివేసిందన్నారు గత వారం రోజులుగా ఎంపీకి మద్దతుగా, అధికారులకు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాలు చేస్తున్నప్పటికీ ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన కనిపించడం లేకపోవడంతో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి అధికారులకు జ్ఞానోదయం కలగాలని కోరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో దిశా కమిటీ మెంబర్ సయ్యద్ సజ్జాద్ దళిత సంఘాల నాయకులు బొంకూరు కైలాసం, కుక్క చంద్రమౌళి, అమర జ్యోతి, కాంగ్రెస్ నాయకులు బాలసాని సతీష్, ప్రశాంత్, బండారు సునీల్, రవి, తదితరులు పాల్గొన్నారు

# సత్యాగ్రహి ఆగిపోవడానికి పలు కారణాలు

**నిర్మాత ఏఎం రత్నం వెల్లడి**



ప్రస్తుతం పవన్ కల్యాణ్ లైనప్ లో 'ఓజీ', 'ఉస్తాద్ భగత్ సింగ్' లతో పాటు, 'హరిహర వీరమల్లు' సినిమాలున్నాయి. ఇందులో జ్యోతి కృష్ణ దర్శకత్వం వహిస్తున్న 'హరిహర వీరమల్లు' చిత్రం రెండు పార్టులుగా తెరకెక్కుతుంది. కాగా పార్ట్-1 జూన్ 12న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మేకర్స్ థర్డ్ సింగిల్ అసుర హననం లిరికల్ వీడియో సాంగ్‌ను విడుదల చేశారు. ఒక యోధుడు పైకి వస్తాడు. ఒక వారసత్వం ప్రారంభమవుతుంది. ధర్మం కోసం యుద్ధం ప్రారంభం కానుంది.. అంటూ విడుదల చేసిన ఈ పాట గూస్‌బంప్స్ తెప్పిస్తుంది. ఇందులో భాగంగా ఈ మూవీ నిర్మాత ఏఎమ్ రత్నం మాట్లాడుతూ.. గతంలో పవన్ తో అనుకున్న'సత్యాగ్రహి' సినిమా ఆగిపోవడానికి గల కారణం తెలిపారు. పవన్ కళ్యాన్ కెరీర్ లో చాలా సినిమాలు సెట్స్ మీదకు వెళ్లి ఆగిపోయాయి. అందులో 'సత్యాగ్రహి' కూడా ఒకటి. ఏఎమ్ రత్నం నిర్మాణ సారధ్యంలో ఘనంగా ఈ సినిమా ప్రారంభమైనప్పటి ఏమైందో తెలియదు కానీ అనూహ్యంగా సినిమా ఆగిపోయింది. ఆ తర్వాత మళ్లీ అదే ఏఎమ్ రత్నం తో పవన్ 'బంగారం' సినిమా తీశాడు. అయితే తాజాగా 'హరిహర వీరమల్లు' పాట రిలీజ్ ఈవెంట్ లో ఏఎమ్ రత్నం మాట్లాడుతూ 'నిజానికి సత్యాగ్రహి సినిమాను పవన్ చాలా ఇష్టంగా ప్రారంభించారు. కానీ పలు కారణాల వల్ల క్యాన్సిల్ అయిపోయింది' అని క్లారిటీ ఇచ్చారు రత్నం.

# జూన్ 5న కమలహాసన్ థగ్‌లైఫ్ విడుదల

**ఆగస్ట్‌లో ఓటిటిలోకి అంటూ అప్పడే ప్రచారం**




కమల్ హాసన్ నటించిన తాజా చిత్రం 'థగ్ లైఫ్'. లెజెండరీ డైరెక్టర్ మణిరత్నం కాంపౌండ్ నుంచి వస్తోన్న ఈ మూవీలో కోలీవుడ్ స్టార్ హీరో శింబు కీలక పాత్రలో నటిస్తుండగా.. ఐశ్వర్యలక్ష్మి, త్రిష, గౌతమ్ కార్తీక్, జోజు జార్జ్, దుల్కర్ సల్మాన్, జయం రవి ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. కమల్ హీరో మాత్రమే కాదు నిర్మాత కూడా. ప్రొడక్షన్ హౌస్ రాజ్ కమల్ ఇంటర్నేషనల్ ఫిల్మ్స్, దర్శకుడు మణిరత్నానికి చెందిన మద్రాస్ టాకీస్, ఉదయనిధి స్టాలిన్‌కు రెడ్జ్ జెయింట్ ఫిలింస్ మీద సినిమా రూపొందింది. ఇక..ఇటీవల విడుదలైన ట్రైలర్‌కు మంచి స్పందన రాగా. ఈ చిత్రం జూన్ 5న పాన్ ఇండియా స్థాయిలో గ్రాండ్‌గా విడుదల కానుంది. అయితే ఈ సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ డేట్ గురించి కమల్ హాసన్ క్లారిటీ ఇచ్చారు. రీసెంట్ గా ఓ మీడియాతో ముచ్చటించగా.. ఓటీటీలోకి ఎప్పుడు వస్తుంది? అంటే.. 'ఆగస్టు వరకు వెయిట్ చేయాలి. థియేటర్లలో విడుదలైన ఎనిమిది వారాల తర్వాత మాత్రమే మా సినిమా ఓటీటీ లోకి వస్తుంది' అని కమల్ హాసన్ స్పష్టం చేశారు. కాగా ఈ 'థగ్ లైఫ్' ఓటీటీ హక్కులను ఇంటర్నేషనల్ ఎ÷-లాట్‌ఫార్మ్ నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకోగా. తమిళం తో పాటు తెలుగు, హిందీ, మలయాళ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ చేయనున్నారట.

# ప్లేఆఫ్స్ చేరిన ముంబై ఇండియన్స్

- **ఢిల్లీ క్యాపిటల్స్‌పై ఘన విజయం**
- **రాణించిన సూర్యకుమార్.. బౌలర్ల సమిష్టి ప్రదర్శన**
- **నేడు గుజరాత్‌తో లక్నో 'ఢీ'**



ముంబై, మే 21: ఐపీఎల్ సీజన్‌లో ముంబై ఇండియన్స్ ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టింది. బుధవారం సొంతగడ్డపై ఢిల్లీ క్యాపిటల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో 59 పరుగుల తేడాతో ఘన విజయాన్ని అందుకుంది. ఇప్పటికే ఐదుసార్లు చాంపియన్ అయిన ముంబై పదోసారి ప్లేఆఫ్స్‌లో అడుగుపెట్టడం విశేషం. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై ఇండియన్స్ 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 180 పరుగులు చేసింది. సూర్యకుమార్ యాదవ్ (73 నాటౌట్) కీలక ఇన్నింగ్స్‌తో అలరించగా.. తిలక్ వర్మ (27), రికెల్‌టన్ (25), నమన్ దిర్ (24 నాటౌట్) తలా కొన్ని పరుగులు చేశారు. ఢిల్లీ బౌలర్లలో ముకేశ్ కుమార్ 2 వికెట్లు పడగొట్టాడు. అనంతరం ఛేదనలో ఢిల్లీ క్యాపిటల్స్ 18.2 ఓవర్లలో 121 పరుగులకు ఆలౌటై పరాజయం చవిచూసింది. సమీర్ రిజ్వీ (39) టాప్ స్కోరర్‌గా నిలవగా.. విప్రజ్ నిగమ్ (20) పర్వాలేదనిపించాడు. ముంబై బౌలర్లలో సాంట్నర్, బుమ్రా చెరో 3 వికెట్లతో చెలరేగారు.



నేడు జరగనున్న మ్యాచ్‌లో గుజరాత్‌తో లక్నో సూపర్ జెయింట్స్ తలపడనుంది.

సూర్యకుమార్ యాదవ్ (43 బంతుల్లో 7 ఫోర్లు, 4 సిక్స్‌లతో 73 నాటౌట్) మెరుపులతోపాటు శాంట్నర్ (3/11) తిప్పేయడంతో.. ముంబై ఇండియన్స్ ప్లేఆఫ్సకు దూసుకెళ్లింది. బుధవారం జరిగిన కీలక మ్యాచ్‌లో ముంబై 59 పరుగులతో ఢిల్లీ క్యాపిటల్స్‌ను చిత్తు చేసింది. తప్పనిసరిగా నెగ్గాల్సిన మ్యాచ్‌లో ఓడిన ఢిల్లీ నాకౌట్ రేసు నుంచి అవుటైంది. మరొక్క మ్యాచ్ మాత్రమే మిగిలివున్న ఢిల్లీ ఆ పోటీలో నెగ్గినా 15 పాయింట్లే అవుతాయి. ఇక ఐదుసార్లు టైటిల్ గెల్చుకున్న ముంబై ప్లే ఆఫ్స్ చేరడం ఇది 11వసారి. గుజరాత్, బెంగళూరు, పంజాబ్ జట్లు ఇప్పటికే ప్లే ఆఫ్స్ బెర్తులను ఖరారుచేసుకున్న సంగతి తెలిసిందే.

తొలుత ముంబై 20 ఓవర్లలో 180/5 స్కోరు చేసింది. తిలక్ వర్మ (27), నమన్ ధిర్ (24 నాటౌట్), రికెల్టన్ (25) రాణించారు. ముకేశ్ 2 వికెట్లు పడగొట్టాడు. ఛేదనలో ఢిల్లీ 18.2 ఓవర్లలో 121 పరుగులకే కుప్పకూలింది. సమీర్ రిజ్వీ (39), విప్రజ్ (20) టాప్ స్కోరర్లు. బుమ్రా 3 వికెట్లు తీశాడు. అనారోగ్యంతో ఢిల్లీ కెప్టెన్ అక్షర్ మ్యాచ్‌కు దూరమవడంతో.. డుప్లెసి సారథిగా వ్యవహరించాడు. సూర్య 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

**బ్యాటర్లు విఫలం:** ఛేదనలో ఢిల్లీ ఘోరంగా తడబడింది. ఓపెనర్లు డుప్లెసి (6), రాహుల్ (11) స్వల్ప స్కోర్లకే పెవిలియన్ చేరారు. అభిషేక్ పోరెల్ (6)ను జాక్స్ అవుట్ చేయడంతో ఢిల్లీ 27/3తో పీకల్లోతు కష్టాల్లో పడింది. ఈ దశలో విప్రజ్, సమీర్ ఆదుకొనే ప్రయత్నం చేయడంతో.. పవర్‌ప్లే ముగిసే సరికి ఢిల్లీ 49/3తో నిలిచింది. అయితే, 8వ ఓవర్‌లో విప్రజ్‌ను శాంట్నర్ రిటర్న్ క్యాచ్‌తో వెనక్కిపంపడంతో.. నాలుగో వికెట్‌కు 28 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ధాటిగా ఆడగలిగే స్టబ్స్ (2)ను బుమ్రా ఎల్బీ చేయడంతో.. 10 ఓవర్లకే ఢిల్లీ సగం వికెట్లు చేజార్చుకొంది. రిజ్వీ, అశుతోష్ శర్మ (18) ఆరో వికెట్‌కు 38 పరుగుల భాగస్వామ్యంతో కొంతసేపు పోరాడారు. అయితే, 15వ ఓవర్‌లో వీరిద్దరినీ శాంట్నర్ అవుట్ చేయడంతో.. ఢిల్లీ ఓటమి ఖరారైంది. మాధవ్ తివారి (3), కుల్దీప్ (7), ముస్తాఫిజుర్ (0) సింగిల్ డిజిట్‌కే వెనుదిరిగారు.

# కిరానా హిల్స్ అణుస్థావరమా...

- **లేక అమెరికా అణ్వాయుధ నిల్వలా**
- **ప్రపంచవ్యాప్తంగా చెలరేగుతున్న అనుమనాలు**

న్యూఢిల్లీ,,మే21 పాకిస్థాన్ సర్గోదా జిల్లాలోని కిరానా హిల్స్‌లో అణు దాడులకు ఉపయోగించే టాక్టికల్ న్యూక్లియర్ వార్‌హెడ్‌లను ఉంచినట్లు వెలువడిన కథనాల పట్లనే మొత్తం ప్రపంచం నేడు దృష్టి సారిస్తోంది. ఇంతకూ ఇవి పాక్‌కు చెందినవా లేక, అమెరికా ఇక్కడ దాచిందా అన్న ప్రశ్న వస్తోంది. అంతర్జాతీయ సమాజం కూడా దీనిపై అనుమానాలు వ్యక్తం చే÷-తోంది. కిరానాహిల్స్ సమీపంలో అణుస్థావరాలపై భారత్ వైమానిక దాడుల తరవాతనే హఠాత్తుగా పాక్ కాల్పుల విరమణ ప్రతిపాదన తెరపైకి వచ్చింది. ట్రంప్ కూడా దీనిని సమర్థించారు. అందుకే ఇప్పుడు పాక్, అమెరికాల తీరుపై అనుమానాలు వస్తున్నాయి. పాక్‌కు అనుకూలంగా అమెరికా మాట్లాడడం కూడా అనుమానాలు కలిగిస్తున్నాయి. ఎందుకంటే కిరానాహిల్స్‌కు దాదాపు 20 కిలోమీటర్ల దూరంలోనే ముసఫ్ ఎయిర్ బేస్ ఉంది. భారత్ దాడి చేసిన 11 ఎయిర్ బేస్‌లలో ఇది ఒకటి. ఇక్కడి నుంచి కిరానా హిల్స్‌కు కనెక్షన్ ఉందని అంటున్నారు. దీంతో ఇక్కడే వార్‌హెడ్లకు నష్టం జరిగి రేడియో యాక్టివ్ రిలీజ్ అయ్యి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడు తున్నాయి. ఇక్కడే భారీ విధ్వంసం సృష్టించే అణు దాడులు చేసే స్ట్రాటజిక్ న్యూక్లియర్ వార్‌హెడ్లను పాక్ నిల్వచేసిందని అంతర్జాతీయ మీడియా కథనాలు వెలవరించింది. ఈ నేపథ్యంలో ఇక్కడ అణుధార్మికత వెలువడి ఉండవచ్చన్నది ఆ కథనాల సారాంశం. అమెరికాకు చెందిన సిఐఎ మాజీ అధికారి డెరెక్ గ్రాస్మన్ కూడా ఈ వాదనను బలపర్చారు. ఇదే సందర్భంలో పాకిస్తాన్‌లోని ఎయిర్ బేస్‌లపై భారత్ దాడి చేసిన తర్వాత అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎనర్జీకి చెందిన న్యూక్లియర్ ఎమర్జెన్సీ సపోర్ట్ ఎయిర్ క్రాఫ్ట్ బి350 ఎంఎంఎస్ పాక్ గగనతలంలోకి వచ్చినట్లు పలు అంతర్జాతీయ వార్తా సంస్థలు కథనాలు ప్రచురించాయి. ఈ విమానం ద్వారా రేడియోధార్మిక యాక్టివిటీని అంచనా వేస్తారు. అణు కర్మాగార ప్రమాదాల తర్వాత రేడియేషన్ లీక్‌లను పర్యవేక్షించడం, రేడియో లాజికల్ సంఘటనల సమయంలో అత్యవసర సేవలకు ఈ విమానాన్ని మోహరిస్తారు. ఈ పరిణామాలు అన్నింటిని లోతుగా విశ్లేషణ జరిపితే భారత్‌పై అణ్వస్త్రాలను ఉపయోగించే ప్రయత్నం పాకిస్తాన్ చేసిన దాఖలాలు కనిపించకపోయినా కిరానా హిల్స్ ప్రాంతంలో అణ్వాయుధ స్థావరం నెలకొన్నట్లు మాత్రం స్పష్టం అవుతుంది. అయితే, అమెరికా ఆదుర్దాగా ఈ విషయంలో స్పందించడం బట్టి చూస్తుంటే ఈ స్థావరం పాకిస్థాన్‌కు చెందింది కాకపోవచ్చని, అమెరికాకు సంబంధించినది కావచ్చనే అనుమానాలు బలంగా వ్యాపిస్తున్నాయి. కిరానా హిల్స్‌కు సంబంధించిన చిత్రాలను గూగుల్‌లో వెడల్పుగా చేసి చూస్తుంటే అక్కడ భూగర్భంలో భారీ స్థావరాలు ఉన్నట్లు స్పష్టం అవుతుంది. ఒక చిత్రంలో 2019 అక్టోబర్‌లో పాకిస్తాన్‌లోని కిరానా హిల్స్‌లోని అటువంటి అణు బంకర్లలో ఒకదానిలోకి ఏదో ఒకటి తీసుకువెళుతున్న దృశ్యం కనిపిస్తుంది. సుమారు 150 విశాలమైన బంకర్లు ఉన్నట్లు, ఒకొక్క బంకర్ ద్వారమే 120 మీటర్ల వరకు ఉన్నట్లు చిత్రాలు కనిపిస్తున్నాయి. ఆ బంకర్లు బలమైన లోహాలతో తయారు చేసి ఉండవచ్చని, వాటిని ఇసుకతో కప్పి, చెట్లు వచ్చే విధంగా చేశారని విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రపంచంలో బహుశా మరెక్కడా ఇంతటి భారీ బంకర్లు, విశాలమైన ప్రాంగణాలలో సైనికులకు లేకపోవచ్చని కూడా అంచనా వేస్తున్నారు. అంతటి భారీ బంకర్లను నిర్మించే సామర్థ్యం, ఆర్థికంగా వెసులుబాటు పాకిస్తాన్‌కు ఉండే అవకాశం లేదని, అమెరికా స్వయంగా తన సైనిక ప్రయోజనాలకోసం నిర్మించుకొని ఉండవచ్చనే అనుమానాలు కూడా ఈ సందర్భంగా కలుగుతున్నాయి. పైగా, వ్యూహాత్మకంగా కిరానా హిల్స్ భౌగోళిక ప్రాంతం నెలకొన్న ప్రాధాన్యత కూడా ఈ సందర్భంగా పరిగణనలోకి తీసుకోవాల్సి ఉంటుంది. ప్రపంచంలో అమెరికా తర్వాత అతి పెద్ద సైన్యం కలిగిన రష్యా, చైనా దేశాలు ఇక్కడకు సమీపంలో ఉన్నాయి. ఇక్కడి నుండి దక్షిణాసియా, ఆగ్నేయాసియా దేశాలపై క్షిపణులు, అణ్వస్త్రాలను ప్రయోగించేందుకు సౌలభ్యంగా ఉంటుంది. ముఖ్యంగా ప్లూటోనియం డర్టీ బాంబులను ఉపయోగించి మొత్తం భారతదేశపు సామర్థ్యంపై రేడియేషన్ ప్రభావం కలిగించే అవకాశం ఉంటుంది. అంటే సగానికి పైగా ప్రపంచంపై సైనికంగా ఆధిపత్యం వహించేందుకు వ్యూహాత్మకంగా అనుకూలంగా ఉండే ప్రాంతంగా రక్షణ రంగ నిపుణులు భావిస్తున్నారు.మరోవంక, తమ దేశ అణ్వస్త్రాలపై భారత్ దాడి చేసిందని ఒప్పుకుంటే అంతర్జాతీయ వేదికపై తమ పరువు పోతుందన్న ఆలోచనలో దాయాది దేశం ఉన్నట్లు నిపుణులు అంటున్నారు. అంతేకాదు, ఈ అంశంపై దేశ ప్రజలకు కూడా సమాధానం చెప్పాల్సి వస్తుందని పాకిస్తాన్ భయపడి ఉండొచ్చని విశ్లేషణలు వెలువడుతున్నాయి. ఎందుకంటే, న్యూక్లియర్ వార్ హెడ్స్ కూడా రక్షించుకోలేనంత శక్తిహీనంగా పాలకులు తయారయ్యారని స్వదేశంలోనే ఇబ్బందికర పరిస్థితి తలెత్తే అవకాశం ఉంది. దానితో కిరానా హిల్స్‌లో వాస్తవ పరిస్థితిని ప్రపంచానికి తెలియకుండా దాచిపెడు తున్నట్లు తెలుస్తోంది. అందుకనే కిరానా హిల్స్‌లో అణ్వస్త్రాలు ఉన్నాయనే కథనాలు అంతర్జాతీయంగా ఆందోళన కలిగిస్తున్నాయి. అయితే, ఈ కథనాలపై పాకిస్తాన్‌తో పాటు అమెరికా, చైనా, రష్యా వంటి దేశాలు సహితం మౌనం వహిస్తూ ఉండటం గమనార్హం. భారత్ కేవలం పాకిస్తాన్ అణ్వస్త్రాలు ప్రయోగించే ప్రయత్నం చేయలేదని మాత్రమే చెప్పింది గాని, అక్కడ అటువంటి ఆయుధాలు లేవని మాత్రం చెప్పడం లేదు. పైగా ఈ పరిణామాలపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఆందోళన వ్యక్తం చేస్తూ ఆ దేశంలోని అణ్వస్త్రాలను ఐఎఇఎ పర్యవేక్షణ కిందకు తీసుకు రావాలని డిమాండ్ చేశారు. ఉగ్రవాదానికి నిలయంగా ఉన్న దేశంలో అణ్వస్త్రాలు ప్రపంచ శాంతికి ప్రమాదకారి కాగలవని ఆయన హెచ్చరించారు. కానీ, ఆయన వ్యక్తం చేసిన ఆందోళనలపై పాకిస్తాన్ సైతం స్పందించే ప్రయత్నం చేయడం లేదు. ఈ విషయమై ఇప్పటి వరకు తాము అణ్వస్త్రం గల దేశం అంటూ భారత్‌ను బెదిరిస్తూ వస్తున్న పాకిస్తాన్ తాజా ఘటనలతో వాటిని నేలమట్టం చేయగల సామర్థ్యం భారత్‌కు ఉందనే సంకేతం ఇచ్చినట్లయింది. పాకిస్తాన్‌కు అణుదాడి ఆలోచన వచ్చే లోపే ఆ స్థావరాలను నామరూపాల్లేకుండా చేస్తామన్న సంకేతాలను భారత్ ఇచ్చినట్టు కావడంతో భారత్ చేసిన ఈ హెచ్చరికను పాకిస్తాన్ బహిరంగంగా ఒప్పుకోలేక మౌనం పాటిస్తుందా? అనే అనుమానం కూడా కలుగుతోంది.

# విడాకులు కోరిన జయం రవి

- **అయితే నెలకు 40 లక్షలు భరణిం ఇప్పించలన్న ఆర్తి**
- **కేసు విచారణ జూన్ 12కు వాయిదా వేసిన కోర్టు**

చెన్నై,మే21 తమ విడాకుల కేసుకు సంబంధించి జయం రవి, ఆర్తి చెన్నైలోని ఫ్యామిలీ వెల్ఫేర్ కోర్టుకు హాజరయ్యారు. కేసును విచారించిన న్యాయస్థానం రాజీ కోసం కౌన్సెలింగ్‌కు హాజరుకావాలని సూచించింది. అయితే, ఆర్తితో వైవాహిక బంధాన్ని కొనసాగించలేనని జయం రవి చెప్పినట్టు సమాచారం. విడాకులు మంజూరు చేయాలని అతడి లీగల్ టీమ్ న్యాయస్థానాన్ని కోరినట్టు తెలిసింది. ఈ క్రమంలోనే.. విడాకులు కోరుతున్న తన భర్త జయం రవి నుంచి నెలకు రూ.40 లక్షల భరణం ఇప్పించాలని కోరుతూ ఆర్తి పిటిషన్ దాఖలు చేశారు. న్యాయస్థానం తదుపరి విచారణను జూన్ 12కి వాయిదా వేసింది. భార్య నుంచి తాను విడాకులు తీససుకుంటున్నట్టు జయం రవి గతేడాది ప్రకటించిన సంగతి తెలిసిందే. తనను సంప్రదించకుండానే రవి విడాకుల విషయం బయటపెట్టారంటూ ఆర్తి ఆరోపించారు. గాయని కెనీషాతో రవి స్నేహపూర్వంగా ఉంటున్నారని, అందుకే భార్యకు విడాకులు ఇస్తున్నారంటూ కోలీవుడ్‌లో వార్తలొచ్చాయి. ఈ క్రమంలోనే కొన్ని రోజుల క్రితం జరిగిన ఓ వేడుకకు రవి, కెనీషా కలిసి వెళ్లడం చర్చనీయాంశమైంది.అదే సమయంలో.. 18 ఏళ్లపాటు తోడుగా ఉన్న వ్యక్తి ప్రస్తుతం బాధ్యత మరిచారంటూ సోషల్ మీడియా వేదికగా ఆర్తి సుదీర్ఘ పోస్టు పెట్టారు. పిల్లల కోసమే తన పోరాటమని తెలిపారు. దానిపై స్పందిస్తూ రవి ఓ నోట్ విడుదల చేశారు. ఆర్తి తనను నైతికంగా, ఆర్థికంగా నియంత్రిస్తుందన్నారు. రవి వ్యాఖ్యలపై రియాక్ట్ అయిన ఆర్తి మంగళవారం మరో పోస్టు పెట్టారు. తాము వేర్వేరుగా ఉండడానికి మూడే వ్యక్తే కారణమన్నారు. తన వద్ద తగిన ఆధారాలున్నాయని తెలిపారు. ఇకపై తానేం మాట్లాడనని, న్యాయస్థానంపై నమ్మకం ఉందని ఆమె పేర్కొన్నారు.

## అనుష్క ఘాటీకి వరుస అవాంతరాలు

**విడుదల ప్లాన్ జూలైకి వాయిదా**



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఘాటీ'. క్రిష్ జాగర్లమూడి దర్శకత్వం వహించిన ఈ మూవీలో తమిళ హీరో విక్రమ్ ప్రభు కీలక పాత్ర పోషిస్తుండగా. ఈ చిత్రాన్ని యువి క్రియేషన్స్, ఫస్ట్ ఫ్రేమ్ ఎంట్టంల్గ÷న్మెంట్స్ సంయుక్తంగా ప్రొడ్యూస్ చేస్తున్నాయి. ఇక ఇప్పటి వరకు అనుష్కను జేజమ్మ, దేవసేన వంటి పవర్ ఫుల్ రోల్స్ చూసినప్పటికి.. మొట్టమెదటి సారిగా ఆమెను వయలెంట్ రోల్‌లో చూపించే క్రెడిట్ క్రిష్ జాగర్లమూడికి దక్కింది. దీంతో అనుష్కని తెరపై ఎప్పుడు చూస్తామా.. అని అభిమానులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు. అయితే తాజాగా ఈ మూవీ రిలీజ్ డేట్ పై..వార్తలు వినపడుతున్నాయి. మొదట ఏప్రిల్ 18న ఈ మూవీ రిలీజ్ చేయాలని దర్శక నిర్మాతలు ప్లాన్ చేసినప్పటికి, కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమా విడుదల వాయిదా పడింది. ఇప్పుడు ఈ సినిమాను జూలై రెండో వారంలో తీసుకు రావాలని ప్లాన్ చేస్తున్నారట. కానీ జూన్‌లో రిలీజ్ డేట్స్ ఖాళీ లేవు. మొదటి వారం కమల్ హాసన్ 'థగ్ లైఫ్', రెండో వారం పవన్ కళ్యాణ్ 'హరిహర వీరమల్లు', మూడో వారం ధనుష్ 'కుబేర', నాలుగో వారం విష్ణు మంచు 'కన్నప్ప' వంటి వరుస పాన్ ఇండియా సినిమాలు లైన్ లో ఉన్నాయి. జూలై మొదటి వారంలో విజయ్ దేవరకొండ 'కింగ్‌డమ్' రిలీజ్ కు రెడీ అయింది. అంటే జూలై రెండవ వరం స్లాట్ ఖాళీగా ఉందన్నమాట. అందుకే అప్పుడు విడుదల చేయాలని ప్లాన్ చేశారట. మరి జూలై రెండో వారంలో అయిన 'ఘాటీ' కి సోలో రిలీజ్ దక్కే అవకాశం ఉందంటారా..?

## అవకాశాలు రాకుండా తొక్కేశారు

**దర్శకుడు త్రివిక్రమ్‌పై పూనమ్ విమర్శలు**



ఒకప్పటి పాపులర్ నటి పూనమ్ కౌర్ ఇటీవల వివాదాలతో వార్తలలో నిలుస్తుండడం మనం చూస్తూ ఉన్నాం. ముఖ్యంగా పవన్ కళ్యాణ్, త్రివిక్రమ్‌లని టార్గెట్ చేస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికర కామెంట్స్ చేస్తూ ఉంటుంది. గతంలో త్రివిక్రమ్‌పై పూనమ్ కౌర్ సంచలన కామెంట్స్ చేయగా, ఇప్పుడు దానిపై మరోసారి స్పందించి వార్తలలో నిలిచింది .నేను గతంలో చెప్పాను, ఇప్పుడు కూడా చెబుతున్నాను. మెయిల్ ద్వారా కంప్లైంట్ చేశాను. ఝాన్సీ గారితో మాట్లాడాను, కాని తర్వాత ఆమెని కలవలేకపోయిను. ఆమె బిజీగా ఉన్నారని, డిస్టర్బ్ చేయొద్దని చెప్పారు. అందుకే కలవలేకపోయాను. నేను త్రివిక్రమ్ శ్రీనివాస్ మీద కంప్లైంట్ చేశాను. రాజకీయ అండదండలతో ఎవరైతే తప్పించుకుంటున్నారో అతడి మీద ఫిర్యాదు చేశాను.. మెయిల్ చేసినట్టుగానే ఉమెన్ టీంతో నేను మాట్లాడతాను.. థాంక్యూ అని పూనమ్ పోస్ట్ వేసింది. తన వద్ద ఆధారాలు ఉన్నాయంటూ ఝాన్సీతో చాట్ చేసిన స్క్రీన్ షాట్లను కూడా ఆమె బయటపెట్టారు. ఈ క్రమంలో మరోసారి వీరి వ్యవహారం హాట్ టాపిక్‌గా మారింది. ఇటీవల ఏపీ సీఎం చంద్రబాబుని పూనమ్ కలవగా, అందుకు సంబంధించిన ఫొటో నెట్టింట వైరల్ అయింది. ఆ ఫొటో చూసి త్రివిక్రమ్‌తో సమస్య సమసిపోయిందని , అందుకే కూటమి ప్రభుత్వంలో పవన్ ఉన్నా కూడా చంద్రబాబుని కలిసింది అని అంతా అనుకున్నారు. కాని ఇప్పుడు ఆమె పోస్ట్‌లు చర్చనీయాంశంగా మారాయి. మలయాళ ఇండస్ట్రీ, మీటూ ఆరోపణలు వెల్లువెత్తుతున్న టైంలోనే పూనమ్ కౌర్ మాటల మాంత్రికుడు త్రివిక్రమ్‌పై సంచలన ఆరోపణలు చేశారు. సినిమా అవకాశాల పేరుతో తనను ఛీట్ చేశారని.. ఇండస్ట్రీలో ఎదగకుండా తొక్కేశారని పూనమ్ పెద్ద ఎత్తునే విమర్శలు చేసింది.

# మోహన్‌లాల్‌కు బర్త్‌డే కానుక






### కన్నప్ప నుంచి పోస్టర్ విడుదల

మలయాళంలో వరుసగా బ్లాక్ బస్టర్ హిట్లను అందుకుంటున్నారు సూపర్ స్టార్ మోహన్ లాల్. ఆయన నటిస్తున్న చిత్రాలన్నీ కూడా వరుసగా 200 కోట్ల వసూళ్లతో అదరగొడుతున్నాయి. ఇక త్వరలోనే మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ 'కన్నప్ప' తో ఆడియన్స్ ముందుకు రానున్నారు మోహన్ లాల్. 'కన్నప్ప' నుంచి వస్తున్న ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో ట్రెండింగ్ అవుతున్న సంగతి తెలిసిందే. క్యారెక్టర్ పోస్టర్‌లు, టీజర్, పాటలు ఇలా అన్నీ కూడా ఆడియెన్స్‌ను ఆకట్టుకున్నాయి. అయితే జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ రిలీజ్‌కు సిద్ధమవుతున్న ఈ చిత్రం నుంచి తజాగా అందరినీ ఆకట్టుకునే అప్డేట్‌ను వదిలారు. ఈ రోజు మోహన్ లాల్ పుట్టిన రోజు (మే 21) సందర్భంగా కన్నప్ప నుంచి గ్లింప్స్‌ను రిలీజ్ చేశారు.

ఈ వీడియోలో మోహన్ లాల్ స్క్రీన్ ప్రెజెన్స్, కనిపించిన తీరు అన్నీ అద్భుతంగా ఉన్నాయి. గూస్ బంప్స్ తెప్పించేలా ఈ గ్లింప్స్‌ను కట్ చేశారు. దీని బట్టి చూస్తే, కిరాత పాత్రలో మోహన్‌లాల్ ప్రెజెన్స్, యాక్టింగ్ అందరినీ ఆకట్టుకోవడం కాయం. ఈ చిత్రంతో మళ్లీ ఆడియెన్స్‌పై తన ముద్రను వేసేలా కనిపిస్తున్నారు. దైవిక శక్తితో ముడిపడి ఉన్న కిరాత అనే పాత్రను మోహన్‌లాల్ పోషించారు. ప్రస్తుతం విష్ణు మంచు, కన్నప్ప టీం ప్రమోషన్స్‌లో ఫుల్ బిజీగా ఉండగా, ఇప్పటికే యూఎస్ టూర్‌ను పూర్తి చేశారు.

# హరిహర వీరమల్లు నుంచి మరో పాట







### అసుర హననం అంటూ..పవర్‌ఫుల్ సాంగ్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన లాంగ్ అవైటెడ్ చిత్రం 'హరిహర వీరమల్లు'. నిజ జీవిత యోధుడు వీరమల్లు జీవిత కథ ఆధారంగా దర్శకుడు క్రిష్ జాగర్లమూడి, సహా జ్యోతి కృష్ణ తెరకెక్కించిన ఈ చిత్రం కోసం, రెండు తెలుగు రాష్ట్రాల ప్రేక్షకులు.. ఎంతో ఆత్రుతగా ఎదురు చూస్తున్నారు. ఇప్పుడు విడుదలకు సిద్ధం అవుతుండగా మేకర్స్ సాలిడ్ ప్రమోషన్స్ ఆల్రెడీ స్టార్ట్ చేశారు. ఇప్పటికే రెండు పాటలు విశేషంగా ఆకట్టుకోగా తాజాగా మూడో పాట విడుదల చేశారు.అసుర హననం అంటూ సాగిన ఈ సాంగ్ అనుకున్నట్టుగానే మంచి పవర్ ఫుల్ గా ఉందని చెప్పాలి. కీరవాణి ఇచ్చిన ట్యూన్ సహా రాంబాబు గోసల సాహిత్యం స్టన్నింగ్‌గా ఉన్నాయని చెప్పవచ్చు. మొత్తం ప్లే బ్యాక్ సింగర్స్ తోనే పాడించిన, ఈ పాట వింటుంటే ఒళ్ళు నిక్కబొడుచుకుంటుంది. అంతే కాదు ఈ లిరికల్ వీడియోలో విజువల్స్ కూడా బాగున్నాయి. పవన్ పై పలు పోరాట సన్నివేశాల దృశ్యాలు ఒక్కొక్కటి గూస్ బంప్స్ తెప్పిస్తున్నాయి. మొత్తానికి రెండు సింపుల్ సాంగ్స్ తర్వాత మంచి పవర్ సాంగ్‌ని మేకర్స్ ఇపుడు విడుదల చేసారు. ఇక ఈ చిత్రం ఈ జూన్ 13న పాన్ ఇండియా భాషల్లో సినిమా విడుదల కాబోతుంది.

# దేశంలో మళ్లీ కరోనా బెల్స్

**ముంబైలో అత్యధికంగా పాజిటివ్ కేసులు**

**జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరించిన ప్రభుత్వం**

న్యూఢిల్లీ,మే21 దక్షిణాసియాలో కొవిడ్-19 మళ్లీ విజృంభిస్తోంది. భారత్‌లోనూ కరోనా వైరస్ కేసుల సంఖ్య క్రమంగా పెరుగుతోంది. ప్రస్తుతం దేశంలో 257 యాక్టివ్ కేసులు నమోదైనట్లు ఆరోగ్య శాఖ అధికారులు వెల్లడించారు. అయితే, మరణాలు కూడా సంభవిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. ఈఏడాది జనవరి నుంచి మహారాష్ట్ర లో ఏకంగా వందకుపైగా పాజిటివ్ కేసులు నిర్ధారణ అయినట్లు ఆ రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు. మొత్తం 6,066 స్వాబ్ టెస్టులు చేయగా 106 కేసులు పాజిటివ్‌గా తేలినట్లు చెప్పారు. అందులో కేవలం 101 మంది ముంబైకి చెందిన వారే ఉండటం గమనార్హం. మిగిలిన వారు థానే, పూణె, కొల్హాపూర్‌కు చెందిన వారుగా పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 52 పాజిటివ్ కేసులు ఉన్నట్లు వెల్లడించారు. వీరిలో 16 మంది ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు చెప్పారు. జనవరి నుంచి రెండు కొవిడ్ సంబంధిత మరణాలు కూడా నమోదైనట్లు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంగళవారం తెలిపింది. మరణించిన వారిలో ఒకరు క్యాన్సర్ రోగి అని పేర్కొంది. దేశంలో కొవిడ్ పరిస్థితి నియంత్రణలో ఉందని, ఆందోళన అవసరం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. మరోవైపు పరిస్థితిని జాగ్రత్తగా పర్యవేక్షిస్తున్నామని తెలిపింది.

జలుబు, దగ్గుతో బాధపడుతున్న రోగులతోపాటు ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన రోగుల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని దవాఖానలను ఆదేశించింది.

సింగపూర్, చైనా, థాయ్‌లాండ్‌లో కొవిడ్ పెరుగుదల తీవ్రంగా ఉంది. ఏప్రిల్ చివరి వారంలో 11వేల కేసులు సింగపూర్‌లో నమోదుకాగా, మే మొదటి వారానికి ఆ సంఖ్య 14,000 దాటింది. హాంకాంగ్‌లో మే మొదటివారంలో 1000కిపైగా కొత్త కేసులు నమోదుకాగా, 33 మంది ప్రాణాలు కోల్పోయారు. చైనాలోనూ కొవిడ్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయని, ఫ్లూ లక్షణాలతో దవాఖానల్లో చేరే వారి సంఖ్య సాధారణం కంటే రెట్టింపు ఉన్నట్టు అధికారులు తెలిపారు. ఆసియా దేశాల్లో ప్రస్తుతం వైరస్ వ్యాప్తికి జేఎన్.1, దాని సబ్‌వేరియంట్‌లే కారణమని అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్‌ల వ్యాప్తి ఎక్కువగా ఉన్నదని సింగపూర్ తెలిపింది.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, at Sri Venkateshwara Printers. Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Districrt : Khammam Editor: Shaik Yacoob Pasha, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609